స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## మాట తప్పడం.. మడమ తిప్పడం రేవంత్ ట్రేడ్‌మార్క్

- ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి
- ఈ నెల 18 తర్వాత హైదరాబాద్ దిగ్బంధానికి సిద్ధం కావాలి
- కల్వకుంట్ల కవిత

2

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 118 | బుధవారం, సెప్టెంబర్ 16, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 118 | WEDNESDAY, SEPTEMBER 16, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |



## మాజీ మంత్రి ఆళ్ల నాని కన్నుమూత

- గుండెపోటుతో విశాఖలో తుదిశ్వాస

ఏలూరు, సెప్టెంబర్ 15 (వార్త వేదిక సూర్య):

మాజీ మంత్రి 'ఆళ్ల నాని' గుండెపోటుతో కన్నుమసారు. జగన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టిన ఆళ్ల నాని, తొలుత కాంగ్రెస్ ఎమ్మెల్యేగా.. ఆ తర్వాత వైఎస్ జగన్ హయాంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా సేవలు అందించారు. వైఎస్‌రాజశేఖరరెడ్డి హాయాంలో యువజన కాంగ్రెస్ నాయకునిగా కొనసాగిన నాని మూడుసార్లు ఎమ్మెల్యేగా కొనసాగారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనంతరం పార్టీకి దూరంగా ఉంటూ వచ్చిన ఆయన ఇటీవలే టీడీపీలో చేరారు. ఆళ్ల నాని మృతితో ఏలూరులో విషాదం నెలకొంది. నాని పార్థీవదేహాన్ని విశాఖపట్నం నుండి ఏలూరు తీసుకొచ్చి ఏలూరులో అంత్యక్రియలు జరపనున్నారు.



# సమ్మిట్‌కు రండి

## తెలంగాణలో విద్య, పర్యాటక రంగాల్లో కలిసి పనిచేద్దాం..

- ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్–వితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ
- ఫ్యూచర్ సిటీపై ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్ ఆసక్తి
- సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి పునరుద్ధరణకు సహకరించాలని వినతి
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్–విను ఆహ్వానించారు. తెలంగాణలో విద్య, పర్యాటక, వైద్య రంగాల అభివృద్ధికి అగా ఖాన్ ఫౌండేషన్ సహకారం అందించాలని కోరారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమంలో భాగంగా సిటీ కాలేజ్, ప్రస్తుత ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు ఫౌండేషన్ సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో మంగళవారం ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్–వితో సీఎం రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్–వి తండ్రి, దివంగత అగా ఖాన్–IV మృతి పట్ల మిగతా 2లో..

## పోలీస్‌స్టేషన్‌లో మా వారిపై దాడికి యత్నం

- ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయని దుస్థితి
- న్యాయం కోసం కోర్టులను ఆశ్రయిస్తాం: కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):

తెలంగాణలో పోలీసు శాఖ కాంగ్రెస్ కార్యకర్తల కంటే ఎక్కువగా పనిచేస్తోందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. పోలీస్‌స్టేషన్‌లోనే తన పీఆర్వో మహేష్ ముదిరాజ్, పీఏ మహేందర్‌రెడ్డిపై 15 మందితో దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని అన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన, రెండుసార్లు ప్రజల చేత ముఖ్యమంత్రిగా ఎన్నికైన సీనియర్ నాయకుడు, ప్రతిపక్ష నేత కేసీఆర్ ఇంటిపై దాడి జరిగిందని ఆరోపించారు. ఆ దాడిని అడ్డుకునేందుకు తాము వెళ్లినప్పుడు తమను పోలీస్‌స్టేషన్‌లో ఉంచి తమపై కూడా దాడికి ప్రయత్నించారని అన్నారు. తాజాగా పోలీస్‌స్టేషన్‌లోనే తన పీఆర్వో, పీఏపై దాడికి ప్రయత్నించడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని కేటీఆర్ పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారు మిగతా 2లో..

# అభిప్రాయ భేదాలు సహజమే

## సీఎంతో ఎలాంటి గొడవ లేదు

- రేవంత్‌తో నా వేవ్‌లెంగ్త్ మ్యాచ్ అయింది
- రెండేళ్లుగా పీసీసీ అధ్యక్షుడిగా సంతృప్తిగా పనిచేశా
- పార్టీని బూత్ స్థాయి వరకు బలోపేతం చేశాం
- స్థానిక సంస్థల్లో బీసీలకు ప్రాధాన్యం
- నెలాఖరులోగా వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్



హైదరాబాద్, సెప్టెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):

టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల ప్రయాణం ఎంతో ఉత్సాహంగా, సంతృప్తిగా సాగిందని ఎమ్మెల్సీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. పార్టీని బూత్ స్థాయి వరకు బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు భరోసా కల్పించామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తన వేవ్‌లెంగ్త్ మ్యాచ్ అయిం దని, ఇద్దరి మధ్య ఎలాంటి గొడవ లేదని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్ష పదవిని బాధ్యతగా నిర్వహించానని మహేష్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రెండేళ్ల కాలంలో పార్టీని సాఫీగా ముందుకు తీసుకెళ్లామని, చిన్నచిన్న ఇబ్బందులు ఎదురైనా అవలీలగా అధిగమించామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ ఇన్‌చార్జీలు మీనాక్షి నటరాజన్, దీపాదాస్ మున్షీ సహకారంతో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించామని చెప్పారు. ఏఐసీసీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని బూత్ స్థాయి వరకు తీసుకెళ్లామని మిగతా 2లో..

## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాల సమర్పణ

రేపు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం

అమరావతి, సెప్టెంబర్ 15 (వార్త వేదిక సూర్య):

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుమలకు సాయంత్రం 6.20 గంటలకు శ్రీ గాయత్రీ నిలయానికి చేరుకుంటారు. రాత్రి 7.40 గంటలకు బేడి ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. అనంతరం రాత్రి 7.55 గంటల నుంచి 9.15 గంటల వరకు వేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకుంటారు. దర్శనం అనంతరం గాయత్రీ నిలయానికి మిగతా 2లో..




## హైదరాబాద్ రవాణా వ్యవస్థ విస్తరణకు సమగ్ర ప్రణాళిక

- నగరానికి నలువైపులా ఆధునిక బస్ టెర్మినల్స్
- గాజులరామారం, శంషాబాద్, ఎల్‌బీనగర్, ఘట్‌కేసర్‌లలో ఏర్పాటుకు ప్రతిపాదనలు
- అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను శివార్లకే పరిమితం చేసి.. మెట్రో, ఎంఎంటీఎస్, సిటీ బస్సులతో లాస్ట్ మైల్ అనుసంధానం

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):



నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ నగరానికి నలువైపులా ఆధునిక బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గాజుల రామారం, శంషాబాద్, ఎల్‌బీనగర్, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తోందని మిగతా 2లో..

## కాంగ్రెస్ పాలనలో అవినీతికి అడ్డూ అదుపూ లేదు

- తెలంగాణలో భూముల వ్యవహారాల్లో భారీ కుంభకోణాలు
- హిల్ట్, హైడ్రా పేరుతో అవినీతి దందా: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):



కాంగ్రెస్ పాలనలో అవినీతి పెరిగిపోతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పరీక్షా పత్రాల లీకేజీల నుంచి కర్ణాటకలో మంత్రులపై వచ్చిన అవినీతి, మైనింగ్ ఆరోపణల వరకు కాంగ్రెస్ పాలనలో అవినీతి ఆరోపణలు కొనసాగుతూనే ఉన్నాయని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాంచందర్‌రావు మాట్లాడుతూ.. ఉత్తరాఖండ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పరీక్షా పత్రాల లీకేజీ వ్యవహారం వెలుగులోకి వచ్చి విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. కర్ణాటకలో కాంగ్రెస్ మంత్రుల్లో ఒకరు రాజీనామా చేయాల్సి వచ్చిందని, అనంతరం పీడబ్ల్యూడీ శాఖ మంత్రిపై కూడా తీవ్ర మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 118
బుధవారం
16 సెప్టెంబర్, 2026

## పోలీస్‌స్టేషన్‌లో మా వారిపై దాడికి యత్నం

(మొదటి పేజీ తరువాయి)

గుండాలా? పోలీసులా? మఫ్టీలో వచ్చిన వ్యక్తులు ఎవరో తేల్చాలని డిమాండ్ చేశారు. తన సిబ్బందిపై జరిగిన దాడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు సుమారు ఐదు గంటలపాటు కోరినా పోలీసులు కేసు నమో దు చేయలేదని కేటీఆర్ ఆరోపించారు. కనీ సం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేని పరి స్థితి తెలంగాణలో నెలకొందని విమర్శిం చారు.

### కోర్టులను ఆశ్రయిస్తాం

ఈ వ్యవహారంలో న్యాయం కోసం కోర్టులను ఆశ్రయిస్తామని కేటీఆర్ తెలిపారు. న్యాయస్థానాల్లో తమకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. ప్రభుత్వం నిరాశ, నిస్పృహల్లో ఉందని, అందుకే ప్రతిరోజూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. వెయ్యి రోజుల పాలన అనంతరం తాము సంధిస్తున్న ప్రశ్నల కు సమాధానం చెప్పలేక ప్రభుత్వం దాడుల కు పాల్పడుతోందని ఆరోపించారు.



## వినాయకుని పూజలో పాల్గొన్న 20వ వార్డు పార్టీ అధ్యక్షులు బుడుగు వెంకటేశం గౌడ్

చౌటుప్పల్, (వార్త వేదిక సూర్య):

ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజున 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్ దంపతులు గణేష్ పూజలో పాల్గొన్నారుఈ కార్యక్రమానికి కో-ఆప్షన్ మెంబర్ ఎండి బాబా షరీఫ్ గారు మరియు, ఉడుగు శ్రీశైలం గౌడ్, మలిగే మహేష్, వట్టికోటి సాయి,అప్పం శేఖర్, తొలివార్త రిపోర్టర్ కూచిమల్ల భగవంత్, ఉడుగు సాయి కుమార్,శివ కుమార్, కారంటోత్ బన్నీ తదితరులు పూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



## నిరుపేదల పాలిట వరం.. సీఎం సహాయనిధి

### సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్

చౌటుప్పల్: సెప్టెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):

అనారోగ్యాల బారిన పడిన నిరుపేదల పాలిట సీఎం సహాయనిధి వరం లాంటిదని సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన గుడ్డేటి మమత రూ.34వేలు, రావిరాల అంజయ్య రూ.21వేల చొప్పన మంగళవారం ఆమె చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందన్నారు. అనారోగ్యాల భారిన పడిన నిరుపేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సీఎం సహాయనిధి చెక్కుల మంజూరు కి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ మైసయ్య, ఆదిమూలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సమ్మిట్‌కు రండి..

(మొదటి పేజీ తరువాయి)

సీఎం సంతాపం తెలిపారు. హైదరాబాద్‌తో అగా ఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. అగా ఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ వారసత్వ సంపద పునరుద్ధరణలో ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకుని ఇటీవల ప్రారంభించుకున్న విషయాన్ని ప్రస్తావించారు. కుతుబ్‌షాహీ సమాధుల పునరుద్ధరణలో ఫౌండేషన్ చేసిన కృషిని కూడా గుర్తుచేశారు.

### మూసీ పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి

మూసీ నది పునరుజ్జీవనంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం తెలిపారు. ఈసా, మూసా నదుల సంగమంగా ఏర్పడిన మూసీ ప్రస్తుతం ఆక్రమణలు, కాలుష్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు. మూసీని పునరుజ్జీవింపజేసి నైట్ ఎకానమీని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. మూసీ పరివాహక ప్రాంతంలోని సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు అగా ఖాన్ ఫౌండేషన్ సహకరించాలని కోరారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న చారిత్రక భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ భవనాన్ని అభివృద్ధి చేయాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్–Vకు విజ్ఞప్తి చేశారు.

### ఫ్యూచర్ సిటీపై ప్రిన్స్ ఆసక్తి

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఫ్యూచర్ సిటీ ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్–V ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారని పేర్కొన్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో నగరాన్ని నిర్మిస్తున్నట్లు సీఎం వివరించారు. ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్‌కు చెందిన సంస్థ రూపొందిస్తోందన్నారు. నెట్–జీరో నగరంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని, సుమారు 15 వేల ఎకరాల్లో గ్రీన్‌జోన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అమెజాన్ వంటి ప్రముఖ సంస్థలు ఇప్పటికే ఫ్యూచర్ సిటీలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయని వెల్లడించారు.

### 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. దేశ జీడీపీలో ప్రస్తుతం తెలంగాణ వాటా 2.5 శాతంగా ఉందని, దానిని 10 శాతానికి పెంచాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని చెప్పారు. ఇందులో భాగంగా డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్–Vకు వివరించారు. సదస్సుకు 100కు పైగా దేశాల ప్రతినిధులు హాజరవుతారని, పెట్టుబడులు, వ్యాపార అవకాశాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు.

### అగా ఖాన్ యూనివర్సిటీ ఏర్పాటుకు విజ్ఞప్తి

విద్యా రంగంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సీఎం సలహాదారు రామకృష్ణారావు వివరించారు. హార్వర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సహా పలు ప్రపంచస్థాయి విద్యాసంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అంగీకరించాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో అగా ఖాన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్–Vను కోరారు. పర్యాటక రంగంలో అగా ఖాన్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో మరింత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు రామకృష్ణారావు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## వినాయకుని ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్, సెప్టెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):

వినాయకుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని కోరారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డులోని చిన్న కొండూరు రోడ్డులో ఉన్న చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని వద్ద మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుర్కంటి అలివేలు, సుర్కంటి సుజాత, గంట లక్ష్మమ్మ, మలిగే సత్తమ్మ మంగమ్మ, దేవరబోయిన మణెమ్మ, మలిగే నాగలక్ష్మి, మౌనిక, పేదకంటి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: మంత్రి సీతక్క

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. సంక్షేమం, అభివృద్ధినే మంత్రంగా చేసుకుని ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందని తెలిపారు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహిళా సంఘాలు నిర్వీర్యమయ్యాయని విమర్శించిన ఆమె.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి ఆర్థికంగా స్వావలంబన దిశగా తీసుకెళ్తోందన్నారు. మహిళా సంఘాలకు బీమా సదుపాయం, వడ్డీలేని రుణాలు అందించడంతో పాటు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు వంటి అవకాశాలు కల్పిస్తూ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని సీతక్క తెలిపారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

## మాట తప్పడం.. మడమ తిప్పడం రేవంత్ ట్రేడ్‌మార్క్

హైదరాబాద్, సెప్టెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):

మాట తప్పడం, మడమ తిప్పడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ట్రేడ్‌మార్క్‌గా మారిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులను బెదిరించడం సరికాదని అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి బానిసలు కాదని ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలని సూచించారు. బాగ్‌లింగంపల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై టీఆర్ఎస్ నిర్వహించిన సదస్సులో కవిత మాట్లాడారు. ఈ నెల 18లోగా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యోగ సంఘాలు హైదరాబాద్ దిగ్బంధానికి పిలుపునివ్వాలని, వారి పోరాటానికి టీఆర్ఎస్ అన్ని విధాలుగా మద్దతుగా నిలుస్తుందని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యోగాన్ని సైతం పక్కనపెట్టి ఉపాధ్యాయులు ఉద్యమంలో పాల్గొన్నారని కవిత గుర్తుచేశారు. ఏ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన పాలన అందించాలన్నా ఉద్యోగుల సహకారం ఎంతో అవసరమని అన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులను చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.

### ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారు

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని కవిత అన్నారు. దాదాపు 600 మండలాలు ఉండగా కేవలం ఎనిమిది మంది మాత్రమే పర్మినెంట్ ఎంఈఓలు ఉన్నారని పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ సరిగా జరగడం లేదన్నారు. హెడ్‌మాస్టర్లు, సీనియర్ ఉపాధ్యాయులనే ఎంఈఓలుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులను బోధనకు దూరం చేసే విధంగా వివిధ రకాల నివేదికలు, ఇతర పనులు అప్పగిస్తున్నారని కవిత ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే ఉన్న పాఠశాలల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రకారం రావాల్సిన పదోన్నతులు కూడా కల్పించడం లేదని విమర్శించారు. గురుకులాలు, డిగ్రీ కళాశాలల్లో పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడం లేదన్నారు.

### 32 నెలలుగా డీఏ ఇవ్వలేదని ఆరోపణ

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగులకు కరువు భత్యం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ 32 నెలలుగా డీఏ చెల్లించలేదని కవిత ఆరోపించారు. పీఆర్సీ గడువు ముగిసే పరిస్థితి ఉన్నందున ఉద్యోగులకు తక్షణమే 51 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందించిన ఆరోగ్య కార్డు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కడైనా సక్రమంగా పనిచేస్తుందా అని ముఖ్యమంత్రిని కవిత ప్రశ్నించారు. ఆరోగ్య కార్డు పనిచేస్తున్నట్లు నిరూపిస్తే ప్రభుత్వం చెప్పిన ఏ కార్యక్రమానికైనా టీఆర్ఎస్ సహకరిస్తుందని, లేదంటే ముఖ్యమంత్రి రాజీనామా చేస్తారా అని సవాల్ విసిరారు.

### 2003 నియామకాల వారికి ఓపీఎస్ ఇవ్వాలి

2003లో నియమితులైన పోలీసు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# అభిప్రాయ భేదాలు సహజమే

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తన అధ్యక్షతన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగామని చెప్పారు.

### రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తమ లక్ష్యమని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరగకపోతే తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాల్లోనూ కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే దేశవ్యాప్తంగా కుల సర్వే నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణలో కుల సర్వే ద్వారా నిజమైన సామాజిక న్యాయం జరిగిందన్నారు. రాహుల్‌గాంధీ ఆశయానికి అనుగుణంగా కుల సర్వేను శాస్త్రీయంగా, సమర్థవంతంగా నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో నిర్వహించిన కుల సర్వేను కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టడం దురదృష్టకరమని విమర్శించారు.

### స్థానిక సంస్థల్లో బీసీలకు ప్రాధాన్యం

సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు 57 శాతం వరకు విజయం సాధించారని మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 50 శాతం సీట్లు కేటాయించామని చెప్పారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల ఎంపికలో కొత్త విధానాన్ని అమలు చేశామని తెలిపారు. ఢిల్లీ నుంచి పరిశీలకులను పంపించి క్షేత్రస్థాయిలో సమీక్షించిన తర్వాతే డీసీసీ అధ్యక్షులను ప్రకటించామని వివరించారు.

### సీఎంతో ఎలాంటి గొడవ లేదు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తనకు ఎక్కడా గొడవ జరగలేదని మహేష్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీలో అభిప్రాయ భేదాలు సహజమేనని, తమ మధ్య గ్యాప్ ఉందంటూ పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ వాస్తవానికి ఎలాంటి గొడవ లేదన్నారు. అభిప్రాయ భేదాలు వచ్చినా సాయంత్రానికే వాటిని సరిచేసుకున్న సందర్భాలు ఉన్నాయని చెప్పారు. పార్టీ వ్యవహారాల్లో సీఎం ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని మహేష్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖను తొలగించిన సమయంలో తాను కూడా బాధపడ్డానని మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. అయితే సురేఖపై చర్యలు ఏఐసీసీ నిర్ణయం మేరకే తీసుకున్నామని చెప్పారు. క్రమశిక్షణ తప్పి హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పార్టీ క్రమశిక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఏఐసీసీ నిర్ణయించిందన్నారు.

### నెలాఖరులోగా వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

ఈ నెలాఖరులోపు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకాలను పూర్తి చేస్తామని మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. వీలైనంత త్వరగా నియామక ప్రక్రియను ముగిస్తామన్నారు. సొసైటీ నియామకాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుల నిర్ణయానికి ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు. కార్యకర్తల విషయంలో ఎమ్మెల్యేల నుంచి కొంత ఇబ్బంది ఎదురైనా మండల అధ్యక్షుల అభిప్రాయానికే ప్రాధాన్యం కల్పించామని తెలిపారు. ఇందుకోసం ఏఐసీసీ నుంచి ప్రత్యేక అనుమతి తీసుకున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో డీసీసీ అధ్యక్షుల అభిప్రాయం కీలకంగా ఉంటుందని మహేష్‌కుమార్ గౌడ్ తెలిపారు. పీఏసీలో ఎమ్మెల్యే టికెట్‌పై చర్చకు ముందే సంబంధిత డీసీసీ అధ్యక్షుడి అభిప్రాయాన్ని తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకునే వారు తప్పనిసరిగా డీసీసీ అధ్యక్షుడిని కలవాల్సి ఉంటుందన్నారు. నామినేటెడ్ పదవుల భర్తీలోనూ డీసీసీ అధ్యక్షుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటున్నామని టీపీసీసీ అధ్యక్షుడు తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో అవినీతికి అడ్డూ అదుపూ లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు. అవినీతితో పాటు మైనింగ్ అక్రమాలకు సంబంధించిన ఆరోపణలు కూడా అక్కడ వెల్లువెత్తాయని అన్నారు. ఉత్తరాఖండ్‌లో గత కాంగ్రెస్ ప్రభుత్వం, కర్ణాటకలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎక్కడ చూసినా అవినీతి ఆరోపణలు వస్తున్నాయని రాంచందర్‌రావు విమర్శించారు. తెలంగాణలో ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి సహా పలువురు మంత్రులు, ప్రభుత్వంలోని కీలక వ్యక్తులపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.

### భూముల వ్యవహారాల్లో భారీ అవినీతి

తెలంగాణలో హిల్ట్, హైడ్రా పేరుతో ముఖ్యంగా భూముల వ్యవహారాల్లో భారీ కుంభకోణాలు జరుగుతున్నాయని రాంచందర్‌రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున అవినీతి దందా కొనసాగుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అవినీతిని ఎలా ప్రోత్సహిస్తుందో ప్రజలు గమనించాలని కోరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ 'మొహబ్బత్ కీ దుకాణ్' అంటూ మాట్లాడుతున్నారని, కానీ కాంగ్రెస్ పాలన 'అవినీతి ఖజానా'గా మారిపోయిందని రాంచందర్‌రావు విమర్శించారు. ఒకవైపు ప్రేమ, సౌభ్రాతృత్వం గురించి మాట్లాడుతూనే మరోవైపు మతం పేరుతో దేశంలో చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని దోచుకుంటోందన్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, ఆ పార్టీ అవినీతికి మరో పేరుగా మారిపోయిందని రాంచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై బీజేపీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణలోనూ అవినీతి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలు, భూముల వ్యవహారాల్లో జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన పేర్కొన్నారు.

## హైదరాబాద్ రవాణా వ్యవస్థ విస్తరణకు సమగ్ర ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి వెల్లడించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు వైపు నుంచి నగరంలోకి వచ్చే దూరప్రాంత, అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగరంలోని అంతర్గత ప్రాంతాల్లోకి అనుమతించకుండా ఆయా దిశల్లో ఏర్పాటు చేసే టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చే బస్సులను నిర్దేశిత టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి ప్రయాణికులను సిటీ ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు, ఎంఎంటీఎస్ ద్వారా వారి గమ్యస్థానాలకు చేర్చేలా లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయనున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. విమానాశ్రయం వైపు వెళ్లే బస్సులు, హైదరాబాద్‌కు వచ్చే అంతర్‌జిల్లా బస్సులను కూడా అవసరాన్ని బట్టి నిర్దేశిత టెర్మినల్స్ వద్దే నిలిపే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. దీనివల్ల నగరంలోకి వచ్చే బస్సుల సంఖ్య తగ్గడంతో పాటు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు.

### ప్రైవేట్ బస్సులకూ టెర్మినల్ విధానం

నగరంలో ప్రైవేట్ బస్సులు ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం, రాత్రి వేళల్లో పెద్ద సంఖ్యలో రోడ్లపైకి రావడం వల్ల ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారంగా ప్రైవేట్ బస్సులను కూడా నిర్దేశిత బస్ టెర్మినల్స్ నుంచే నిర్వహించే విధానాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. టెర్మినల్స్‌ను వినియోగించుకునే ప్రైవేట్ బస్సుల నుంచి నిబంధనల మేరకు యూజర్ ఛార్జీలు వసూలు చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాలకు వెళ్లే ప్రైవేట్ బస్సులు, ఆర్టీసీ దూరప్రాంత సర్వీసులు రద్దీ ప్రాంతాల్లోకి ప్రవేశించకుండా టెర్మినల్స్ వరకు మాత్రమే నడిచే విధానం అమలైతే నగర ప్రధాన రహదారులపై ట్రాఫిక్ భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు.

### 250 ఎకరాల భూమిపై పరిశీలన

బస్ టెర్మినల్స్ ఏర్పాటుకు అవసరమైన భూమి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని పొన్నం ప్రభాకర్ తెలిపారు. గాజులరామారం ప్రాంతంలో సుమారు 100 ఎకరాలు, శంషాబాద్ వైపు సుమారు 150 ఎకరాల భూమిని టెర్మినల్ అవసరాలకు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని టెర్మినల్స్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని చెప్పారు.

### 2,200 ఎలక్ట్రిక్ బస్సులతో ప్రజా రవాణాకు ఊతం

హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రానున్న 2,200 ఎలక్ట్రిక్ బస్సులను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు మంత్రి తెలిపారు. కొత్త బస్సులతో నగరంలోని వివిధ ప్రాంతాలకు మెరుగైన సిటీ బస్ కనెక్టివిటీ కల్పించడంతో పాటు, టెర్మినల్స్ నుంచి నగరంలోని ప్రతి ప్రాంతానికి ప్రయాణికులు సులభంగా చేరుకునేలా కొత్త రూట్లను రూపొందిస్తామని చెప్పారు.

### ట్రాఫిక్, కాలుష్య నియంత్రణకు కీలక అడుగు

హైదరాబాద్ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రజా రవాణా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని పొన్నం ప్రభాకర్ అన్నారు. దూరప్రాంత, అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగర శివార్లలోని టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి సిటీ బస్సులు, మెట్రో, ఎంఎంటీఎస్ ద్వారా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడం వల్ల ట్రాఫిక్ రద్దీతో పాటు వాహన కాలుష్యం కూడా తగ్గుతుందని తెలిపారు.

## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాల సమర్పణ

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుని రాత్రి బస చేస్తారు.

### తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

బుధవారం ఉదయం 8.40 గంటలకు వీఐపీ క్యూ కాంప్లెక్స్'1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన యాత్రికుల అనుభవ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 9.15 గంటలకు గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తారు. 9.35 గంటలకు ఎస్వీ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. అనంతరం అధికారులతో సమావేశమవుతా రు. తిరుమలలో కార్యక్రమాలను ముగించుకుని బుధవారం మధ్యాహ్నం 02.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.



# రంగారెడ్డి



## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 ( వార్త వేదిక సూర్య ) :



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిజిటల్ (స్మార్ట్) రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో సుమారు 1.23 లక్షల పాత రేషన్ కార్డులను ప్రభుత్వం ఆధునిక డిజిటల్ కార్డులుగా మార్పు చేసి లబ్ధిదారులకు అందిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రేషన్ కార్డులు లేని అర్హులైన పేదలకు కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో నియోజకవర్గంలో సుమారు 60 వేల మంది కొత్తగా రేషన్ కార్డులో సభ్యులుగా నమోదయ్యే అవకాశం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ సరుకులు మరింత పారదర్శకంగా అందించాలనే ఉద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగా సుమారు 60 వేల మంది రేషన్ కార్డుల్లో సభ్యులుగా చేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు, పౌరసరఫరాల శాఖ అధికారి పుల్లయ్య, గండిపేట్, శంషాబాద్ రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ది సిటీజన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక చైర్మన్ ధూళిపాల సీతారాం దంపతుల ఆర్థిక సహకారంతో రెండు దూరదర్శన్ టెలివిజన్లను అందజేత

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 ( వార్త వేదిక సూర్య ) :



పుప్పాలగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ది సిటీజన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక చైర్మన్ ధూళిపాల సీతారాం దంపతుల ఆర్థిక సహకారంతో రెండు దూరదర్శన్ టెలివిజన్లను అందజేశారు. విద్యార్థులకు విద్యాబోధనలో ఆధునిక సాంకేతికతను అందు బాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో పాఠశాలకు టెలివిజన్లను అందించినట్లునిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నివాస సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ధూళిపాల సీతారాంను స్థానికులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్రనాథ్ రెడ్డి, రాజ్ కుమార్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్, సుమనళిని, సంగం శ్రీకాంత్, జైరామ్, సుమన్, బాబురావు, శ్రీబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో అంబర్‌నగర్ బాలుడి ప్రతిభ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15(వార్త వేదిక సూర్య)







అంబర్‌నగర్‌కు చెందిన చిన్నారి అర్జున్ రెడ్డి 1వ క్యాడెట్ నేషనల్ రోడ్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించాడు. 8--11 సంవత్సరాల వయస్సు విభాగంలో నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీల్లో రోనక్ ఉత్సాహంగా పాల్గొన్నాడు. సెప్టెంబర్ 13, 2026న హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఈ ఛాంపియన్‌షిప్ నిర్వహించబడింది. చిన్న వయస్సులోనే జాతీయ స్థాయి రోడ్ సైక్లింగ్ పోటీలో పాల్గొనడం పట్ల రోనక్ తల్లిదండ్రులు నవీన్--సంగీతా రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. .క్రీడలే ఆరోగ్యానికి, క్రమశిక్షణకు బాటలు వేస్తాయని, చిన్నారులను క్రీడల వైపు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# సెప్టెంబర్ 17 ను తెలంగాణ విమోచన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి



మంథని బీజేపీ నాయకులు

మంథని, సెప్టెంబర్ -15( వార్త వేదిక సూర్య)

తెలంగాణ రాష్ట్ర బిజెపి శాఖ పిలుపుమేరకు మంగళవారం మంథని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ సప్త సంకల్పాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతి పత్రం ను తాసిల్దార్ కు అందజేశారు.

గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని నమ్మబలికి తెలంగాణ ప్రజానీకాన్ని మోసగించి ప్రతి సంవత్సరం విస్మరించడం జరిగింది అని, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దృష్టికి తెలంగాణ సప్త సంకల్పాలను తీసుకురావడం జరిగింది.

సెప్టెంబర్ 17న అధికార తెలంగాణ విమోచన దినోత్సవం ప్రతి సంవత్సరం జరపాలి.

సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణ హైదరాబాద్ విమోచనలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారీ స్టాచ్యూ ఆఫ్ లిబరేషన్ తెలంగాణ నిర్మించాలి. రజాకార్ల దురాగతాలకు గురైన గ్రామాల్లో విమోచన స్మారక స్తూపాలు, గ్రామాలతో పాటు మండల కేంద్రం, జిల్లా కేంద్రాలలో స్థూపలు ఏర్పాటు చేయాలి.తెలంగాణ విమోచన పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి చేయాలి. ఈ సప్త సంకల్పాలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మండల పరిధిలో సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజుశ్రీనివాస్ పట్టణ మాజీ అధ్యక్షులు బూడిద తిరుపతి సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్ నారమల్ల కృష్ణ గారు పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఎడ్ల సాగర్ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గుడ్ల గురువేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా ఆరెల్లి కిరణ్ గౌడ్

మంథని, సెప్టెంబర్ -15 ( వార్త వేదిక సూర్య )



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు అశీసులతో.... మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నియమించిన సందర్భంగా ఆరెల్లి కిరణ్ గౌడ్ను శాలువతో సత్కరించి, హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆరెల్లి కిరణ్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో నూతన బాధ్యత అప్పగించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రిదుద్దిల్ల శ్రీధర్ బాబు టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు అందించిన ఆశీర్వాదాలతో నన్ను తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నియమించిన సందర్భంగా వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

డ్రైవర్ స్థాయి నుంచి మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గా, జిల్లా సోషల్ మీడియా గా పనిచేసి ఇప్పుడ రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా నన్ను నియమించినందుకు మంత్రి శ్రీధర్ బాబు శ్రీను బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకులకు, కార్యకర్తలకు ఇది ఒక గుర్తింపు ఉంటుందని వారు అన్నారు. ఈ నూతన బాధ్యతను ఎంతో నిబద్ధతతో, నిజాయితీతో నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, నాయకుల ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నేనెంతో కృషి చేస్తానని అన్నారు. మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నిరంతరం పనిచేస్తానని అన్నారు. ఆరెల్లి కిరణ్ గౌడ్ రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శిగా ఈ నూతన బాధ్యతలు స్వీకరించడంతో నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ వెంకన్న, సురయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజ్,మున్సిపల్ 2 వ వార్డ్ కౌన్సిలర్ నూకల కమల్,ఖానాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం

### ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం
### విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుల కృషి అమూల్యం: ఎంఈఓ మనోహర్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15(వార్త వేదిక సూర్య)



మల్కాజిగిరి మండలంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) మనోహర్, విశిష్ట అతిథి పాపిరెడ్డి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఉత్తమ సేవలు అందిస్తున్న పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను బోధించడం మాత్రమే కాకుండా, వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో నిర్వర్తిస్తున్నారని తెలిపారు. మండలంలోని ప్రతి ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడేనని, ప్రతి ఒక్కరూ విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎంఈఓ మనోహర్ అన్నారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. అయితే కార్యక్రమంలో భాగంగా అనవాయితీ ప్రకారం కొంతమంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సన్మానిస్తున్నామని, సన్మానం అందుకోని ఉపాధ్యాయుల సేవలను కూడా సమానంగా గౌరవిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, నేరెడ్మెట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు గీతా గాయత్రి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రీజినల్ స్థాయి బాడి బిల్డింగ్,వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన ఐఈడి జి.యం

రామగిరి,సెప్టెంబర్-15(వార్త వేదిక సూర్య):




రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ ఓ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ నందు ఆర్.జి-3, ఎ.పి.ఎ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారుల మధ్య రీజినల్ స్థాయి బాడిబిల్డింగ్ వెయిట్ లిఫ్టింగ్,పవర్ లిఫ్టింగ్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఏరియా ఐఈ డిజియం బి.టి.మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు.కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా కంపెనీ స్థాయి,కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన రీజియన్ పేరు నిలబెట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్,స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్సా శ్రీనివాస్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బుర్ల సదానందం,ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజా పాలనలో భాగంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో అధికారులు, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో 113 హైదర్‌గూడ డివిజన్ అధ్యక్షుడు సమా ఇంద్రపాల్ రెడ్డి, ఉప్పర్‌పల్లి, అత్తాపూర్ సర్కిల్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 15 ( వార్త వేదిక సూర్య ) :





ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శంషాబాద్ మండల పరిధిలో విద్యార్థుల అభివృద్ధికి విశేష సేవలందించిన ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ, మండల వనరుల కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు--2026 ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. విద్యారంగంలో అత్యుత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ భావి భారత పౌరులను, రేపటి సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న వారందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన జిల్లా రవాణా అధికారికి టిఆర్పి నాయకులు పుష్పగుచ్ఛం

పెద్దపల్లి, సెప్టెంబర్ -15( వార్త వేదిక సూర్య )



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రవాణా కార్యాలయంలో ఇటీవల నూతన జిల్లా రవాణా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన దేవునూరి శ్రీనివాస్‌ను తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ...జిల్లా రవాణా వ్యవస్థను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లడంతో పాటు పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించాలని పార్టీ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మేరుగు చందర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు మేరుగు సతీష్ గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శి కాంపెల్లి స్వామి, జిల్లా కార్యదర్శి కుమ్మరి పరమేష్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ఫరీద్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు వెంగళ కృష్ణ, టి.ఆర్.పి. నాయకులు ధార మధు, గుండేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాలపరిమితి ముగిసిన మ్యాకు ప్రైవేట్ సెక్యూరిటీ టెండర్ పరిధిలో కొత్త టెండర్ పిలవాలి : ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న

రామగిరి,సెప్టెంబర్-15(వార్త వేదిక సూర్య):

ఆర్జీ త్రీ మ్యాకు ప్రైవేట్ సెక్యూరిటీ టెండర్ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల టెండర్ కాలపరిమితి ముగిసిన అనంతరం తిరిగి కొత్త టెండర్ పిలవాలని మంగళవారం ఆర్జీ త్రీ జి.ఎం.మధుసూదన్ కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రతినెల ఈ కార్మికులకు ఏడవ తారీఖున వేతనాలు ఇచ్చే విధంగా సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలని అదేవిధంగా ప్రస్తుతం నడుస్తున్న ఎక్స్టెన్షన్ కాలపరిమితి ముగియక ముందే తిరిగి కొత్త టెండర్ పిలవాలని వినతి పత్రం ద్వారా జి.ఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో ఏ.అనిల్,టి.సతీష్,టి.రాజేష్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 118
బుధవారం
16 సెప్టెంబర్ 2026

# మోక్షగుండం విశ్వేశ్వరయ్య మార్గంలో మనము నడవాలి

**రామగిరి,సెప్టెంబర్ -15(వార్త వేదిక సూర్య):**

ప్రముఖ సివిల్ ఇంజనీర్,భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జిఎం కార్యాలయం నందు మంగళవారం 'ఇంజనీర్స్ డే' నిర్వహించడం జరిగింది. రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) హైద్రాబాద్ రీజియన్ కోమల్ చౌదరి,ముఖ్య అతిథులుగా హాజరై

సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు.అనంతరం ఏరియాలో సీనియర్ ఇంజనీర్లు అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్,ఓ.సి -1 ఉపరితల గని నుండి పర్యావరణాధికారి కిషన్,బేస్ వర్క్ షాప్ విభాగాధిపతి జీ.వి సత్యనారాయణ తో పాటు డిడిఎంఎస్ కోమల్ చౌదరి లను శాలువాతో సత్కరించి



సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య దేశానికి చేసిన సేవలను కొనియాడారు.వారి నిరాడంబరత,భారత జాతి అభివృద్ధికి చూపిన అంకిత భావం వలన వారికి భారతరత్న బిరుదు లభించింది.మన రాష్ట్రం లో మూసి నది వరదల నివారణ ఆయన పనితనమే ఆటోమేటిక్ వరద గేట్ ల వ్యవస్థ తో బాటు అనేక సివిల్ ఇంజనీర్ పనులే గాక ఆర్థిక పరమైన ఉత్తమ సలహాలను జాతి అభివృద్ధికై అందించారు విశ్వేశ్వరయ్య,గ్రామాలలో అనేక ఆవిష్కరణ లు జరుగుతున్నాయి, వారంతా ఇంజినీర్లే,మనం కూడ జాతి అభివృద్ధి కి మన వంతు పాత్ర నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్,ఏరియా ఇంజనీర్లు ఉదయ్ భాస్కర్,దూప్ సింగ్,ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్,ఐ ఈ డి జియం బి.టి.మురళీ కృష్ణ,సివిల్ డీజీఎం ఎస్.రవికుమార్, పర్చేస్ అధికారి రాజా రవి చరణ్,ప్రాజెక్ట్ ఇంజినీర్ ప్రకాష్,మేనేజర్లు పాపయ్య,భరత్ కుమార్, ఇతర గనుల,విభాగాల విభాగాదిపతులు, అధికారులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## గణపతి నవరాత్రులను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**మూసాపేట్ మాజీ కార్పోరేటర్,నవయువక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు తూము శ్రావణ్ కుమార్**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 15 (వార్త వేదిక సూర్య) :**

గణపతి నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా మూసాపేట్ నవయువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని వద్ద మూసాపేట్ మాజీ సర్పంచ్, నవయువక యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తూము శ్రీనివాస్ రావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్, నవయువక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథులకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తూము వేణు, తూము వెంకటేష్, తూము నర్సింగ్, తూము శ్రీనివాస్, వినయ్, శ్యామ్, బాబు రావు, వేణు, వాసు, రాము, శ్రీధర్ వెంకటేష్, శ్రీనివాస్, నోముల సుందర్, మనోజ్, గణేష్, రాహుల్, సచిన్, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ నెలాఖరులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**పాఠశాలల మరమ్మతులు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, సెప్టెంబర్ -15 ( వార్త వేదిక సూర్య )**

పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేసి నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన పనుల పురోగతి, పూర్తికావాల్సిన పనులు, ప్రతిపాదిత అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలల మరమ్మతులు, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల పునరుద్ధరణతో పాటు ప్రతిపాదించిన ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాల్సిన పనులను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, డి ఈ.లు,ఏఈ లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గట్టుప్పల్లో గణేష్ కమిటీ హాల్ ను ప్రారంభించిన ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ భాస్కర్

**గట్టుప్పల. సెప్టెంబర్ 15.వార్త వేదిక సూర్య:**

గట్టుప్పల మండల కేంద్రం లో భవానినగర్ లో గణేష్ కమిటీ హాల్ ను ఈఎల్వి ఫౌండేషన్ చెర్మెన్ బాస్కర్ సోమవారం ప్రారంభించారు.గతంలో మధ్యలో కమిటీ హాల్ నిర్మాణం ఆగిపోవడంతో మాజీ ఎంపీపీ అవ్వరి గీత శ్రీనివాస్ ఈఎల్వి చెర్మెన్ భాస్కర్ దృష్టికి తెలుసుకెళ్లడం తో వెంటనే స్పందించి తన సొంత నిధులతో 4 లక్షల కమిటీ హాల్ మెటీరియల్ ను అందజేసి నిర్మాణం పూర్తి చేయించి సోమవారం ఈఎల్వి చెర్మెన్ బాస్కర్ ప్రారంభించారు.అనంతరం వినాయక పూజలో పాల్గొన్నారు వారు మాట్లాడుతూ ప్రభుత్వం శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి చేసి ప్రజలకు నిరందిచాలని కోరారు.పూర్తి చేసే వరకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఉద్యమలకు ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు సేవ చేసేందుకు ముందు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అవ్వరి శ్రీనివాస్,ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్, వార్డు సభ్యులు కర్నాటి వెంకటేశం,పున్న కిషోర్, ఆనంద్,నారని జగన్ భవాండ్ల శ్రీనివాస్, జులూరి పురుషోత్తం, బిఆర్ఎస్ నాయకులు తిరాందాసు ఆనంద్,కర్నాటి శ్రీనివాస్.బొల్లెపల్లి వెంకటేశం.దోర్నాల అమరెందర్,భవాని నగర్ గణేష్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 15 (వార్త వేదిక సూర్య) :**



వినాయక చవితి శుభసందర్భంగా ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో నిర్వహించిన వినాయక చవితి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా వినాయక చవితికి ప్రతి సంవత్సరం ఇరువైఒక్క కేజీల లడ్డును ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం వారికి అందిస్తున్న ఎం.డి ఖలీల్ ను శాలువాతో సన్మానించారు. కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం వినాయకుని లడ్డు ప్రసాదాన్ని అందిస్తున్న ముస్లిం సోదరుడైన ఖలీల్ ను వెంకటేష్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శశిధర్ పట్వారీ, చిన్నోళ్ల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, సంపత్, కటిక రవి, దుర్గేశ్, భవాని, శ్రీకాంత్, యాకయ్య, కృష్ణ, పృథ్వీ, రాము, రవీందర్, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయం



**-ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

**- రేవెల్లిలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు**

**- అమరవీరుడు బట్టు సత్తయ్య స్థూపానికి నివాళులు**

**- సిపిఐలో చేరిన పలువురు మహిళలు, యువత**

**నాంపల్లి సెప్టెంబర్ 15(వార్త వేదిక సూర్య)**

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం రేవెల్లి గ్రామంలో నైజాం నవాబు నిరంకుశ పాలనకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలు చిరస్మరణీయమని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. నాంపల్లి మండలం రేవెల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా గ్రామంలో కార్యకర్తలు ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరుడు బట్టు సత్తయ్య స్థూపానికి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. అంజయ్య చారి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. నాటి సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రజలను చైతన్యపరిచి భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేశారని గుర్తుచేశారు. ఆ అమరవీరుల స్ఫూర్తితో నేటి ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులు మరిన్ని ఉధృత ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై తుమ్మలపల్లి, రేవెల్లి గ్రామాల నుంచి పలువురు మహిళలు, యువకులు సిపిఐ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్సీ ఆహ్వానం పలుకుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బుడిగపాక జగన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కలకొండ సంజీవ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ, రేవెల్లి సర్పంచ్ బట్టు శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్ వంగూరి సాయిలు, వడ్డేపల్లి ఉపసర్పంచ్ బుసిపాక యాదయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, పల్లె సైదులు, దండిగా వెంకటయ్య, నేరెళ్ల సైదులు, గిరి స్వామి, ముగుదాల సైదమ్మ, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చెన్నోజు వెంకటాచారి, రేవెల్లి గ్రామ శాఖ కార్యదర్శి కొండ్రెడ్డి యాదయ్య తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## తండాల్లో సెప్టెంబర్ 17 సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించాలి

**గిరిజన నేతలకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట, సెప్టెంబర్ 15 ( సూర్య ):**



ఈ నెల 17న అన్ని గిరిజన తండాల్లో సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన గిరిజన నేతలతో ఆయన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి, సెప్టెంబర్ 17న నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు రాజ్యాధికారం కేసీఆర్‌తోనే సాధ్యమైందని అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.

గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, తద్వారా గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేసిందని తెలిపారు. 2022లోనే కేసీఆర్ శ్రీకారం చుట్టిన సెప్టెంబర్ 17 గిరిజనులకు పండుగ రోజు అని, ఆ రోజున అన్ని తండాల్లో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని సూచించారు.

**గిరిజన గురుకులాలతో నాణ్యమైన విద్య**

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన గిరిజన గురుకులాలు నేడు కళ్లముందు కనిపిస్తున్నాయని జగదీష్ రెడ్డి అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు చట్టబద్ధత కల్పించిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో గిరిజనులను మభ్యపెట్టి మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఎస్టీల కోసం మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఏడాదికి రూ.500 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలతో పాటు గిరిజనులను కూడా తీవ్రంగా మోసం చేసిందని జగదీష్ రెడ్డి విమర్శించారు. ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గిరిజనులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ చేసిన కృషికి రుణం తీర్చుకునే విధంగా ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని, ఈ నెల 17న అన్ని గిరిజన తండాల్లో సంబరాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని జగదీష్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమం లో జగదీష్ రెడ్డితో పాటు జిల్లా,మండల స్థాయి పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 15(వార్త వేదిక సూర్య)**



జై గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ పూజా వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. గణేశుడి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ, సమాజంలో సుఖశాంతులు, సౌభాగ్యం, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు. గణనాథుని నామస్మరణతో కార్యక్రమ ప్రాంగణం భక్తిమయంగా మారింది. ఈ కార్యక్రమంలో వి. రాము, వి. చందు, వెంకటేష్, టీ. మహేష్, టీ. రాజశేఖర్, రామకృష్ణ, టీ. రాజేష్, టీ. సతీష్, వి. శివ, ఎస్. తారక్, వి. సాయినిఖిల్, వి. శివకుమార్, లలిత్, అఖిల్, అశోక్, టీ. సాయి హర్ష, హర్షవర్ధన్, లింగం, సర్వజీత్, శంకు, ప్రణీత్, రిత్విక్, కార్తిక్, టీ. హర్షవర్ధన్ పాల్గొన్నారు.

# సుంకిశాలలో 4 రోజుల నిరసన దీక్ష విరమణ





**- రద్దు చేయాలని క్షేత్రస్థాయి పరిశీలన చేసిన ఎమ్మార్వో ఆంజనేయులు**

**- కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ**

**- శుక్రవారం వరకు గడువు ఇవ్వాలని విజ్ఞప్తి**

**నాంపల్లి సెప్టెంబర్ 15 (వార్తా వేదిక సూర్య):**

నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని సుంకిశాల గ్రామంలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న పాత ఊరు ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ రద్దు పోరాటం ఎట్టకేలకు విరమించబడింది. మంగళవారం స్థానిక ఎమ్మార్వో ఆంజనేయులు నిరసన స్థలానికి చేరుకుని, ఆందోళన బాట పట్టిన గ్రామస్తులతో నేరుగా చర్చలు జరిపారు. అనంతరం వివాదాస్పద ఇండ్ల స్థలాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... ఈ అంశాన్ని తక్షణమే జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి, గ్రామస్తులకు పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారానికి తమకు శుక్రవారం వరకు సమయం ఇవ్వాలని, అధికారుల హామీపై నమ్మకంతో దీక్ష విరమించాలని కోరారు. ఎమ్మార్వో సానుకూల స్పందనతో సంతృప్తి చెందిన ప్రజలు దీక్షను విరమించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాషిపాక రాములు, వార్డు సభ్యులు కలకొండ లక్ష్మయ్య, బుడిగపాక ధనమ్మ, వాడపల్లి లావణ్య, నేరేడుగోమ్ము సత్యనారాయణ, కాటిక ఇదెమ్మ, ఎడమ మల్లేష్, ఆంజనేయులు, దేవేందర్, హరీష్, కిరణ్, రమేష్, ఎర్రయ్య, లింగయ్య మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలి

**-- బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ సెప్టెంబర్ 15 ( వార్తా వేదిక సూర్య):-**



ప్రజల జీవితాల్లోని అన్ని విఘ్నాలు తొలగి, చేపట్టే ప్రతి కార్యం విజయవంతంగా, నిర్విఘ్నంగా సాగాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.సోమవారం రాత్రి గుడిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక వద్ద రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విఘ్నాలను తొలగించే గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.మనం చేపట్టే ప్రతి మంచి కార్యం ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తయ్యేలా విఘ్నేశ్వరుని అనుగ్రహం అందరిపై ఉండాలని కోరుకున్నారు.అనంతరం వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, స్థానిక సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,సర్పంచులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నాగర్‌కర్నూల్



# ఈనెల 17న ప్రతి తండాలో ర్యాలీ



## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలి

### దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ సెప్టెంబర్ 15 ( వార్తా వేదిక సూర్య):-**

తెలంగాణలో గిరిజన తండాలు, గూడేలకు ప్రత్యేక గ్రామ పంచాయతీ హోదా కల్పించి, గిరిజనులకు స్వపరిపాలనను అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిదేనని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన దేవరకొండ నియోజకవర్గ ఎస్టి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని ఆయన అన్నారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 4,383 కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయగా, సుమారు 3,146 తండాలు, గూడేలు స్వతంత్ర గ్రామ పంచాయతీలుగా అప్‌గ్రేడ్ అయ్యాయని తెలిపారు. 500కు పైగా జనాభా కలిగి, అప్పటికే ఉన్న గ్రామ పంచాయతీ కేంద్రానికి 1.5 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న తండాలు, గూడేలు, ఆవాసాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. తండా గ్రామ పంచాయతీగా మారడంతో గిరిజనులకు సొంత సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యాలయం, నిధులు, స్థానిక అభివృద్ధిపై నిర్ణయాధికారం లభించిందన్నారు. 3,146 మంది సర్పంచులు, 24,682 మంది వార్డు సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులుగా ఏర్పడి గ్రామస్థాయి పరిపాలనలో గిరిజనులకు భాగస్వామ్యం కల్పించారని ఆయన తెలిపారు. ప్రత్యేక గ్రామ పంచాయతీల ద్వారా అంతర్గత రహదారులు, వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర మౌలిక వసతులపై స్థానికంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. తండాలు పెద్ద గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న సమయంలో ఎదురైన పరిపాలనా నిర్లక్ష్యానికి ఇది శాశ్వత పరిష్కారం చూపిన సంస్కరణ అని రవీంద్ర కుమార్ అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా ఎస్ టి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కు చట్టబద్ధత కల్పించిందని తెలిపారు. 2022--23లో రూ.13,412.63 కోట్లు, 2023--24లో రూ.15,232.62 కోట్లకు నిధులను పెంచినట్లు పేర్కొన్నారు. గిరిజన రైతులకు సాగుభూముల అభివృద్ధి కోసం గిరి వికాసం పథకం ద్వారా వేలాది మంది రైతులకు ప్రయోజనం కల్పించారని తెలిపారు. గిరిజన విద్యార్థుల కోసం నూతన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, ఐఐటీ --నీట్ కోచింగ్, స్టార్స్ వంటి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు, గిరిజన యువతకు ఉపాధి అవకాశాల కోసం సీఎం ఎస్ టి ఇంట్రెప్రెనేర్షిప్ ఉ ఇన్నోవాషన్ స్కీమ్స్ , డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీమ్స్ వంటి కార్యక్రమాలను అమలు చేసినట్లు రవీంద్ర కుమార్ వివరించారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ గిరిజనుల కోసం అనేక హామీలు ఇచ్చిందని, వాటి అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. ప్రతి గూడెం, తండా గ్రామ పంచాయతీకి ఏటా రూ.25 లక్షలు కేటాయిస్తామని, కొత్త గిరిజన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కో కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల చొప్పున నిధులు ఇస్తామని, కొత్త ఐ టి డి ఏ లు ఏర్పాటు చేస్తామని, గిరిజన విద్యార్థులకు విద్యా జ్యోతులు అందిస్తామని, ప్రతి మండలంలో ఎస్ సి / ఎస్ టి రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ హామీలు ఇచ్చిందన్నారు. హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా గిరిజనులను మోసం చేయడం సరికాదని ఆయన అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం కేవలం పరిపాలనా మార్పు కాదని, గిరిజనులకు ఆత్మగౌరవం, స్వపరిపాలన, అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించిన చారిత్రాత్మక నిర్ణయమని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గిరిజనుల కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రామావత్ దాస్రూ నాయక్,టీవీఎన్ రెడ్డి,వెల్లుగురి వల్లపు రెడ్డి, జార్పుల లోక్య నాయక్, రమావత్ రమేష్, రామావత్ మోహన్ కృష్ణ, ఇస్లావాత్ అభిషేక్, కేతవత్ శంకర్ నాయక్, కేతవత్ రవీందర్ తదితరులు ఉన్నారు



## గిరిజనులకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది కేసీఆర్ గారే

### మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి , రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, కేతావత్ భీల్యా నాయక్

**దేవరకొండ సెప్టెంబర్ 15 (వార్తా వేదిక సూర్య ):-**

రాష్ట్రం లో గిరిజనులకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది మాజీ మంత్రి కేసీఆర్ గారే అని మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట శాసన సభ్యులు శ్రీ జగదీశ్వర్ రెడ్డి అన్నారు నేడు దేవరకొండ నియోజక వర్గం లో మాజీ శాసన్ సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారి అధ్యక్షతన వారి నివాసం లో ఏర్పాటు చేసిన గిరిజనుల ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు పెద్దపీట వేసింది కెసిఆర్ గారే అని . గిరిజనులకు 6 నుంచి 10 శాతం రిజర్వేషన్లు పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుందని అన్నారు .500 గల జనాభా కలిగిన తండాలను గుర్తించి గ్రామపంచాయితీలుగా మార్చి గిరిజనులకు వారి తండాలలో వారే పరిపాలన చేసుకునెటట్లు గ్రామపంచాయతీలు గా చేసి వారి కి రాజకీయాల్లో గుర్తింపు తెచ్చేలా చేసింది తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని అన్నారు . గిరిజనులు బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉండాలని 17వ తేదిన అన్ని తండాలలో మన భాపుఎ కేసిఆర్ గారికి పాలాభిషేకం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ కిషన్ నాయక్ రమేష్ నాయక్ దస్రు నాయక్ అభిషేక్ నాయక్ లోక్య నాయక్ మోహన్ కృష్ణ శంకర్ నాయక్ రవీంద్ర నాయక్ ఆనందం సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు గుంతలగుంట్ల జగదీశ్వర్ రెడ్డి గారిని శాలువాతో సన్మానం చేసినారు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## గణపతిని దర్శించుకున్న నాంపల్లి ఎస్సై లింగారెడ్డి

**నాంపల్లి సెప్టెంబర్ 15(వార్త వేదిక సూర్య):**

నల్గొండ జిల్లా నాంపల్లిమండలంలోని లింగోటం గ్రామానికి వివరాణ నిమిత్తం వచ్చిన నాంపల్లి ఎస్సై లింగారెడ్డి గ్రామంలోని ఫెయిత్ వారియర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎస్సై లింగారెడ్డిని అసోసియేషన్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, కురుపాటి మహేష్, కొమ్ము నరసింహ, బుష్పాక రాములు, ముష్పాక దశరథ, గజ్జల శ్రీను, దుబ్బ కృష్ణయ్య, దుబ్బ నరసింహ, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా ఏర్పాట్లపై సమీక్ష

**సూర్యాపేట , సెప్టెంబర్ 16 (వార్త వేదిక సూర్య):**



ఈ నెల 19న కోదాడలో నిర్వహించనున్న జాబ్ మేళా ఏర్పాట్లపై కోదాడ సీసీ రెడ్డి కాన్వెంట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని, జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాలను నిర్వహిస్తాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

**వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా తేది 15 )**



వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా పోరాటాన్ని నిర్మిస్తామని సాయుధ పోరాట చరిత్రను బిజెపి ఆర్ఎస్ఎస్ వక్రీకరించే పనిలో ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు విమర్శించారు మంగళవారం బిజినపల్లి మండల కేంద్రంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల పురస్కరించుకొని బైక్ యాత్ర ప్రారంభించారు ఈ యాత్రను జండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టులు ఆంధ్ర మహాసభ కలిసి భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించారని బాంచన్ నీ కాల్మొక్త అనే పరిస్థితి నుండి బంధువులు పట్టి సాయుధ పోరాటాన్ని నిర్మించారని అన్నారు దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ బందగి లాంటి అమరుల ప్రాణత్యాగంతో ప్రపంచమైన సాయుధ పోరాటం నైజాముని గద్దె దింపేంతవరకు ఉద్యమించిందని అన్నారు దొరలు జాగీర్దారులు నైజాం నవాబులు కలిసి పేద ప్రజానీకాన్ని చిత్రహింసలకు గురిచేస్తే దానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరించడం దుర్మార్గమని అలాంటి ప్రచారం చేస్తే చరిత్ర హీనులుగా ఆర్ఎస్ఎస్ బిజెపి మిగలాల్సి వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు ఎం శ్రీనివాస్ అశోక్ లక్ష్మణ్ రామయ్య మధు కాశన్న భాస్కర్ సత్యనారాయణ మల్లేష్ రమేష్ సుధాకర్ మల్లేష్ వెంకటేష్ శ్రీశైలం శివరాం తదితరులు పాల్గొన్నారు

## పండగల సాయన్న విగ్రహ ఏర్పాటుకై అనుమతి కోసం వినతి పత్రం

**వార్త వేదిక సూర్య నాగర్ కర్నూల్ జిల్లా తేది 15**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో పండగల సాయన్న విగ్రహ ఏర్పాటుకై అనుమతి కోసం స్థలం ఏర్పాటు కోసం నాగర్ కర్నూల్ శాసనమండలి సభ్యులు గౌరవనీయులు శ్రీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి గారిని కలిసి వినతి పత్రం ఇచ్చిన నాగర్ కర్నూల్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు , నాగర్ కర్నూల్ కేసరి సముద్రం అధ్యక్షులు జిల్లా డైరెక్టర్ తెప్ప బాలు, ఉపాధ్యక్షులు గువ్వల వెంకటయ్య, కార్యదర్శి చాపల వెంకటయ్య, డైరెక్టర్ జంగయ్య, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి తవిటి నిరంజన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తెప్ప రుద్రయ్య, పులమోని పర్వతాలు, సొప్పరి యాదయ్య, కొండమోని సైదయ్య, కొండమోని రాజు, తెప్ప రవి, తెప్ప రాజేందర్, కొండమోని రాజేష్, డొకూరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు

# మహ్మదాపురం అభివృద్ధికి పక్కా ప్రణాళిక

- మోడల్ జీపీగా ఎంపికైన నేపథ్యంలో ఘనంగా గ్రామసభ
- ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో పీవీఎస్ఆర్‌కే శర్మ
- ఈ నెల 19న తుది గ్రామసభ, 23న కలెక్టర్‌కు నివేదిక



**నాంపల్లి సెప్టెంబర్ 15(వార్త వేదిక సూర్య):**

నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని మహ్మదాపురం గ్రామపంచాయతీని మోడల్ గ్రామపంచాయతీగా ఎంపిక చేసిన దృష్ట్యా 'వికసిత్ గ్రామపంచాయతీ' అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు మంగళవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ శ్రీమతి బొమ్ము సంతోష అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి నాంపల్లి ఎంపీడీవో పీవీఎస్ఆర్‌కే శర్మ ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... వీబీజీ రాంజీ పథకంలో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో వార్డుల వారీగా పర్యటించి సమస్యలు గుర్తించనున్నట్లు తెలిపారు. గ్రామంలో సోషల్ మ్యాపింగ్ ద్వారా ఇళ్లను గుర్తించి, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు లేని కుటుంబాల జాబితా రూపొందిస్తున్నామన్నారు.

సెప్టెంబర్ 15 నుండి 21 వరకు సర్వే నంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి రైతులు, గ్రామస్తుల అవసరాలకు అనుగుణంగా ఫారం పాండ్లు, పండ్ల తోటలు, పశువుల కొట్టాలు, కందకాలు సహా మొత్తం 318 రకాల పనులను ఎంపిక చేస్తామన్నారు. సెప్టెంబర్ 19న తుది గ్రామసభ ఆమోదం పొందిన అనంతరం, సెప్టెంబర్ 23న నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీవో గుంటుక వెంకటేశం, ఏపీఎం శోభారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, సీడీపీవో విజయలక్ష్మి, ఈసీ లింగయ్య, ఉపసర్పంచ్ మారేపల్లి సైదమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ పాలకవర్గం, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి జాతీయ స్థాయిలో చొరవ



## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కలిసిన చిలుకూరు మండల బీజేపీ అధ్యక్షులు పారెల్లి మహేష్

**చిలుకూరు, సెప్టెంబర్ 15 (వార్త వేదిక సూర్య జిల్లా ప్రతినిధి):**

గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను జాతీయ స్థాయిలో పరిష్కరించేందుకు చిలుకూరు మండల బీజేపీ నాయకత్వం చొరవ తీసుకుంది. ఈ క్రమంలో న్యూఢిల్లీలో జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (చీజూ) సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ను చిలుకూరు మండల బీజేపీ అధ్యక్షులు పారెల్లి మహేష్ ఆధ్వర్యంలోని నాయకుల బృందం ప్రత్యేకంగా కలిసింది. బీజేపీ రాష్ట్ర నాయకులు ఓర్సు వేలంగి రాజు నేతృత్వంలో, చిలుకూరు మండల బీజేపీ అధ్యక్షులు పారెల్లి మహేష్, చందా విజయ్, భూక్య రవి నాయక్, కోదాడ గ్రామీణ మండల అధ్యక్షులు గాదరి పుల్లారావు తదితరులు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులను కలిసి చిలుకూరు మండలంలోని గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు.

ఈ సందర్భంగా చిలుకూరు మండలంలోని పలు గిరిజన తండాల ప్రజలు ఎదుర్కొంటున్న పోడు భూముల పట్టాల పంపిణీలో జాప్యం, గిరిజన సంక్షేమ పథకాలు అర్హులకు చేరకపోవడం, భూమి సంబంధిత సమస్యలు, గిరిజనుల హక్కులకు సంబంధించిన అంశాలు తదితర సమస్యలను కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు.

గిరిజనుల సమస్యలను సమగ్రంగా వివరిస్తూ నాయకుల బృందం వినతిపత్రాన్ని సమర్పించింది. గిరిజనుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

**సమస్యల పరిష్కారానికి చర్యలు**

ఈ సందర్భంగా జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. గిరిజనుల సమస్యలను సంబంధిత స్థాయిలో పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గిరిజన సోదరుల సంక్షేమం, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి కోసం చిలుకూరు మండల బీజేపీ నాయకులు జాతీయ స్థాయిలో సమస్యలను ప్రస్తావించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి సమస్యలు వెళ్లడంతో చిలుకూరు మండలంలోని గిరిజన తండాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరలో పరిష్కారం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆరాల రమేష్ యాదవ్‌కు ఘన సత్కారం

**సూర్యాపేట, సెప్టెంబర్ 15:(వార్తా వేదిక సూర్య )**





సూర్యాపేట పట్టణానికి చెందిన సోషల్ రమేష్ సార్ (ఆరాల రమేష్ యాదవ్) రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న సందర్భంగా సూర్యాపేటలోని విద్యా భారతి హైస్కూల్‌లో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇటీవల హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ప్రాంగణంలో, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జేఎల్ సంగీతం మరియు నృత్య అకాడమీ, సిద్ధార్థ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా రమేష్ యాదవ్ ఈ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.

ఈ సందర్భంగా విద్యా భారతి హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీ నంధ్యాల నరేందర్ రెడ్డి ఆయనను పాఠశాలలో ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. 2005-06 నుండి గడిచిన 20 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తి జీవితంలో ఈ విధమైన గుర్తింపు మరియు అచీవ్‌మెంట్ రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా సోషల్ రమేష్ సార్ ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

### గట్టుప్పల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక పూజలు

**గట్టుప్పల సెప్టెంబర్ 15..వార్త వేదిక సూర్య:**



గట్టుప్పల మండలం లోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు పూజలు మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రం లోని గట్టుప్పల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మొదటి రోజు పూజలో సర్పంచ్ నామని జగన్నాథం తో పాటు యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపి విఘ్నాలను తొలగించే వినాయకుడు ప్రజలందరికి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రసాదించాలని కోరారు. పూజ కార్యక్రమంలో దోర్నాల భరద్వాజ్,నేత,నామని రాజశేఖర్, చిలువేరు అజయ్,భీమగానిఆంజనేయులు,చిలువేరు విజయ్, చిలువేరు శ్రీకాంత్ ఇడం గిరి ప్రసాద్,కర్నాటి ప్రవీణ్ కుమార్,పున్న వెంకటేష్,,వర్కాల శ్రీనివాస్ , కర్నాటి రవితేజ,ఎంగిలి ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు

## మద్యం లేకుండా గణేష్ నిమజ్జనం చేస్తే రూ.10,116 బహుమతి

**సూర్యాపేట, సెప్టెంబర్ 15 (వార్త వేదిక సూర్య**

జిల్లా ప్రతినిధి): గణేష్ చతుర్థి సందర్భంగా భక్తి, క్రమశిక్షణతో వినాయక నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించేలా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బర్లపెంటలో ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాన్ని చేపట్టారు.

23వ వార్డు మాజీ కౌన్సిలర్ వల్దాస్ సౌమ్య జానీ ఆధ్వర్యంలో బర్లపెంటలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో మద్యం సేవించకుండా, నిష్ఠ, నియమాలు పాటిస్తూ భక్తి భావంతో, క్రమశిక్షణతో నిమజ్జనం పూర్తి చేసే వినాయక మండపానికి రూ.10,116 నగదు బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు.

ఈ బహుమతిని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ చేతుల మీదుగా అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా క్రమశిక్షణ పాటించాలని వారు కోరారు. మద్యం సేవించకుండా, ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా బర్లపెంటకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

వార్త వేదిక సూర్య
www.vaarthavedhikasurya.com
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 118
బుధవారం
16 సెప్టెంబర్ 2026



## లక్ష్మి గణపతికి జిబి మాల్ సిబ్బంది ప్రత్యేక పూజలు

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 15 (వార్తావేదిక సూర్య):

వినాయక చవితి సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల కేంద్రంలోని ప్రధాన జీవి మాల్ లో ఏర్పాటు చేసిన లక్ష్మి గణపతికి జీవి మాల్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల కేంద్రంలో గల జీవి మాల్ నందు వ్యాపారం సజావుగా కొనసాగాలని, జడ్చర్ల ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుని ప్రార్థించారు. అనంతరం మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు, జీవి మాల్ సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు జిబి మాల్ మేనేజ్మెంట్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, వారు కోరారు. కార్యక్రమంలో జీవి మాల్ సిబ్బంది జడ్చర్ల ప్రజలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథులకు ప్రత్యేక పూజలు

**చోక్కంపేట్, రాఘవపూర్‌లో పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి**

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 15 ( వార్తా వేదిక సూర్య):



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు రాజాపూర్ మండలంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా చోక్కంపేట్, రాఘవపూర్ గ్రామ పంచాయతీల పరిధిలో ప్రతిష్ఠించిన గణనాథులకు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి పూజలు చేసి ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లపహాడ్ అటవీ అక్రమాలపై స్వతంత్ర విచారణకు డిమాండ్

**చెట్ల నష్టం, దహనం, టెంట్లు, జాతరలపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేయాలి : తానేం సత్యనారాయణ..**

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 15 (వార్త వేదిక సూర్య):





నవాబుపేట మండలం కాకర్లపహాడ్ గ్రామ పరిధిలోని అటవీ, రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంతో పాటు శ్రీ మైనమ్మ దేవాలయం పరిసరాల్లో చెట్ల నష్టం, దహనం, టెంట్లు, షాపులు, జాతరల నిర్వహణపై స్వతంత్ర విచారణ చేపట్టాలని అదే గ్రామానికి చెందిన తానేం సత్యనారాయణ రాష్ట్ర అటవీ శాఖ పీసీసీఎఫ్‌కి ఫిర్యాదు చేశారు.

ఇప్పటికే డీఎఫ్ఓకు ఫిర్యాదు చేసినప్పటికీ, కింది స్థాయి అధికారుల నివేదికలకే పరిమితం కాకుండా ఉన్నతస్థాయిలో క్షేత్రస్థాయి విచారణ జరిపించాలని కోరారు. అటవీ, రిజర్వ్ ఫారెస్ట్, ఎండోమెంట్స్, ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న కార్యకలాపాలను సర్వే నంబర్లు, విస్తీర్ణం, అనుమతులు, సంబంధిత రికార్డుల ఆధారంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, చెట్ల నష్టం, దహనానికి బాధ్యత వహించిన వారిని గుర్తించాలని కోరారు. గత తనిఖీలు, నివేదికలు, తీసుకున్న చర్యలను పరిశీలించి ఇన్‌స్పెక్షన్, యాక్షన్ టేకెన్ రిపోర్టులను అందించాలని సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

# సెప్టెంబర్ 17 న కలెక్టరేట్లో ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమం

**ప్రజాపాలన దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి,**

**నాగర్ కర్నూలు జిల్లా అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం,**

వార్త వేదిక సూర్య నాగర్ కర్నూలు జిల్లా తేది 15



మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో సెప్టెంబర్ 17న జరుపబోయే ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్ల గురించి జిల్లా అధికారులకు తమ శాఖలకు సంబంధించిన పనులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. చెన్నయ్య, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) దేవ సహాయం, అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ........ నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమానికి అధికారులందరూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని, జాతీయ పతాకం ఏర్పాటు, సభా వేదిక అలంకరణ, ప్రొటోకాల్ ప్రకారం వీఐపీలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు.

అలాగే షామియానాలు, కుర్చీలు, బ్యారికేడ్లు, తాగునీటి వసతి తదితర ఏర్పాట్లను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఆహ్వాన పత్రికల పంపిణీ వంటి అంశాల్లోనూ ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ముఖ్య అతిథి సందేశం తదితర కార్యక్రమాలకు సంబంధించి అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ప్రతి శాఖకు అప్పగించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో డి. ర్. ఓ ,పాండు,కలెక్టరేట్ ఏ.వో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణమా.. ప్రాణాలతో చెలగాటమా?

**నవాబుపేట--మహబూబ్‌నగర్ బస్సులో దారుణ దృశ్యం**

**బస్సులో ఫుట్‌బోర్డుపై ప్రమాదకర ప్రయాణం..**

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రయాణికుల ఆగ్రహం..**

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 15 ( వార్తావేదిక సూర్య ):



నవాబుపేట మండల కేంద్రం నుంచి మహబూబ్‌నగర్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులో ప్రయాణికుల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. బస్సులో రద్దీ ఎక్కువగా ఉండటంతో కొందరు ప్రయాణికులు ఫుట్‌బోర్డుపై వేలాడుతూ ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న దృశ్యాలు వార్త వేదిక సూర్య కెమెరాకు చిక్కాయి. రహదారిపై బస్సు వేగంగా వెళ్తున్న సమయంలోనే ఓ ప్రయాణికుడు బస్సు బయట భాగంలో వేలాడుతూ కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. ప్రతిరోజూ నవాబుపేట నుంచి మహబూబ్‌నగర్‌కు విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కూలీలు, ఇతర అవసరాల కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండటంతో బస్సుల్లో సీట్ల సంగతి పక్కన పెడితే నిల్చుని ప్రయాణించేందుకు కూడా ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటున్నాయని ప్రయాణికులు చెబుతున్నారు.

ఫుట్‌బోర్డుపై ప్రయాణం ఏమాత్రం సురక్షితం కాదని తెలిసినా.. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ మాత్రం అదుపుతప్పినా లేదా రహదారిపై ఎదురయ్యే చిన్నపాటి ప్రమాదం జరిగినా ఫుట్‌బోర్డుపై ఉన్న ప్రయాణికుల ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లే అవకాశం ఉంది.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆర్టీసీ అధికారులు నవాబుపేట--మహబూబ్‌నగర్ మార్గంలో రద్దీ సమయాలను గుర్తించి అదనపు బస్సులు ఏర్పాటు చేయడంతో పాటు, ఫుట్‌బోర్డు ప్రయాణాలను కట్టడి చేయాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచి సురక్షితమైన ప్రయాణానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంబేద్కర్ బాటలోనే సమాజ మార్పు

**లండన్‌లో చారిత్రక గృహాన్ని సందర్శించిన యెన్నం శ్రీనివాస్ రెడ్డి,అనిరుధ్ రెడ్డి,**

**సామాజిక సమానత్వమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి**

మహబూబ్నగర్ బ్యూరో, సెప్టెంబర్ 15 ( వార్త వేదిక సూర్య ):



భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి మార్గదర్శకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ లండన్‌లో ఉన్నత విద్యాభ్యాసం చేసిన రోజుల్లో నివసించిన చారిత్రక గృహాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. 1921--22 కాలంలో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో విద్యనభ్యసిస్తూ అంబేద్కర్ ఈ నివాసంలో గడిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ చారిత్రక భవనాన్ని స్వాధీనం చేసుకుని అంబేద్కర్ స్మారక మ్యూజియంగా అభివృద్ధి చేసింది. 2015లో ప్రారంభమైన ఈ మ్యూజియంలో ఆయన జీవిత ప్రస్థానం, సామాజిక ఉద్యమం, ఆలోచనా విధానం, వ్యక్తిగత వస్తువులు, అరుదైన ఛాయాచిత్రాలు, చారిత్రక పత్రాలను ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి సంపాదించిన జ్ఞానాన్ని అంబేద్కర్ భారతదేశంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం వినియోగించారని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం దేశానికి చిరస్థాయిగా స్ఫూర్తినిస్తుందని అన్నారు. విద్య, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం సాధన ద్వారానే అంబేద్కర్ కలలుగన్న సమాజాన్ని నిర్మించగలమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు.

# అక్క స్ఫూర్తితో.. చెల్లి వైద్య విద్యలో సాయి ప్రియ..

**పల్లెలో పట్టుదల! సాయి ప్రియకు ఎంబీబీఎస్ సీటు..**

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 15 (వార్త వేదిక సూర్య ):



ఒకరి విజయానికి మరొకరు స్ఫూర్తిగా నిలిచారు.. అక్క అడుగుజాడల్లో నడుస్తూ చెల్లి కూడా వైద్య విద్యలోకి అడుగుపెట్టింది. నవాబుపేట మండలం రుక్కంపల్లి గ్రామానికి చెందిన జుర్కి వెంకట్ రాములు విజయలక్ష్మి దంపతుల ఇద్దరు కుమార్తెలు జుర్కి సాయి ప్రియ నీట్‌లో ప్రతిభ చూపి ఎంబీబీఎస్ సీటు సాధించారు. చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి వైద్య కళాశాలలో ఆమెకు ప్రవేశం లభించింది.

ఇదే కుటుంబంలో గతేడాది సాయి ప్రియ అక్క జుర్కి సాత్విక వికారాబాద్ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. తాజాగా చెల్లి కూడా వైద్య విద్యలో సీటు పొందడంతో జుర్కి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది.

గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన అక్కాచెల్లెళ్లు వరుసగా రెండేళ్లలో ఎంబీబీఎస్ సీట్లు సాధించడం రుక్కంపల్లి గ్రామంతో పాటు నవాబుపేట మండలంలో ప్రత్యేకంగా నిలిచింది. వీరి విజయాన్ని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యావంతులు, గ్రామస్థులు అభినందించారు. పట్టుదలతో చదివితే గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని సాత్విక, సాయి ప్రియ నిరూపించారని పలువురు పేర్కొన్నారు.



# మహబూబ్‌నగర్



## గణనాథునికి భక్తిశ్రద్ధలతో పూజలు

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్..**

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 15 ( వార్త వేదిక సూర్య ):

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం కార్యాలయంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం అందించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, మున్సిపల్ అధికారులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధిలో బీఆర్ఎస్‌దే కీలక పాత్ర

**రిజర్వేషన్ల పెంపు, గ్రామపంచాయతీలుగా తండాల ఏర్పాటు కేసీఆర్ ఘనత: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 15 (వార్తావేదిక సూర్య):



జడ్చర్ల నియోజకవర్గంలోని గిరిజనుల సమస్యలు, తండాల అభివృద్ధిపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి సారించిందని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లో బీఆర్ఎస్ గిరిజన నాయకులు, కార్యకర్తలతో సమావేశం అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎల్లుండి నియోజకవర్గంలోని అన్ని తండాల్లో కార్యక్రమాలు నిర్వహించి, గిరిజనుల కోసం కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 17న గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

గతంలో తండాలు అభివృద్ధికి దూరంగా ఉండేవని, జడ్చర్ల నియోజకవర్గంలోని సుమారు 200 తండాల్లో కేవలం రెండు తండాల్లో మాత్రమే వాటర్ ట్యాంకులు ఉండేవని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా తండాలకు సురక్షిత మంచినీటిని అందించడంతో పాటు, తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేశామని తెలిపారు.

తండాల్లో జరిగిన అభివృద్ధి గిరిజనుల జీవన ప్రమాణాల్లో వచ్చిన మార్పుకు నిదర్శనమన్నారు. వేలాది మంది గిరిజన విద్యార్థులు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ చదివే స్థాయికి అవకాశాలు పెరిగాయని చెప్పారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు దశాబ్దాలుగా చేయలేని పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు.

అధికారం తమకు ముఖ్యం కాదని, ప్రజల భవిష్యత్తు, తెలంగాణ అభివృద్ధే ప్రధానమని లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి వెనుకబడుతోందని విమర్శించారు. అన్ని తండాల్లో కార్యక్రమాలు నిర్వహించి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలపాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

## 1000 రోజుల అభివృద్ధి ట్రైలర్ మాత్రమే.. 2036 దేవరకద్రే జీఎంర్ విజన్

**రాబోయే పదేళ్లలో నియోజకవర్గ రూపురేఖలు మార్చడమే లక్ష్యం**

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 15 ( వార్తా వేదిక సూర్య):



ద ే వ ర క ద ్ ర ద నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంర్ ) పేర్కొన్నారు. ఇప్పటికే 1000 రోజుల కాలంలో రూ.1,034 కోట్లకు పైగా అభివృద్ధి, సంక్షేమ పనులు, నిధులు సాధించినట్లు తెలిపారు.

రాబోయే పదేళ్ల కోసం “2036 దేవరకద్ర” విజన్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇందులో పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉద్యోగాలు, ప్రతి మండలంలో నైపుణ్య శిక్షణ కేంద్రాలు, విద్యా సంస్థల బలోపేతం, మెరుగైన వైద్య సేవలు, సాగునీటి విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామీణ రహదారులు, బ్రిడ్జిలు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేయడంతో పాటు కోయిల్‌సాగర్, కురుమూర్తి స్వామి వంటి పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచే దిశగా చర్యలు చేపడతామని అన్నారు. 1000 రోజుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు పునాది మాత్రమేనని.. రాబోయే పదేళ్లలో సమగ్ర ప్రణాళికతో దేవరకద్ర రూపురేఖలు మార్చడమే లక్ష్యమని జీఎంర్ తెలిపారు.

# ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

**- 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక..**

**జిల్లాలో 325 కొనుగోలు కేంద్రాలు**

**యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి టౌన్ సెప్టెంబర్ 15,వార్త వేదిక సూర్య :**ఖరీఫ్ సీజన్ 2026--27 ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళికాబద్ధంగా పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఇంచార్జి కలెక్టర్ ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకారెడ్డితో కలిసి వివిధ శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.వ్యవసాయ శాఖ అంచనాల మేరకు జిల్లాలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం ఐకేపీ ఆధ్వర్యంలో 147, పీఏసీఎస్‌ల ద్వారా 160, ఎఫ్‌పీవోల ద్వారా 15, మెప్మా ఆధ్వర్యంలో 3.. మొత్తం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అక్టోబర్ నుంచి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కాంట్రాక్టర్లు అగ్రిమెంట్ ప్రకారం అవసరమైన లారీలను అందుబాటులో ఉంచడంతో పాటు ప్రతి వాహనానికి జీపీఎస్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించా రు.ధాన్యం కొనుగోళ్లకు అనుగుణంగా గన్నీ సంచులను సమకూర్చుకోవాలని, అదనపు టార్పా లిన్లు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు, గ్రెయిన్ కాలిపర్స్, తేమ కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, డ్రైయర్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారి, జిల్లా మేనేజర్



పౌరసరఫరాల సంస్థ అధికారులను ఆదేశించారు. గోదాములు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా హమాలీలను నియమించుకోవాలని సూచించారు.సమావేశంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, డీసీఎస్ఓ రోజారాణి, జిల్లా డీఎం హరికృష్ణ, జిల్లా సహకార శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారి రమణారెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 సంబరాలు అంబరాన్నంటేలా నిర్వహించాలి

**గిరిజన నేతలకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి,**

**ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట, సెప్టెంబర్ 15 ( సూర్య ):** ఈ నెల 17న అన్ని గిరిజన తండాల్లో సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన గిరిజన నేతలతో ఆయన విస్తృతస్థాయి సమావేశం నిర్వహించి, సెప్టెంబర్ 17న నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు రాజ్యాధికారం కేసీఆర్‌తోనే సాధ్యమైందని అన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.

గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, తద్వారా గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేసిందని తెలిపారు. 2022లోనే కేసీఆర్ శ్రీకారం చుట్టిన సెప్టెంబర్ 17 గిరిజనులకు పండుగ రోజు అని, ఆ రోజున అన్ని తండాల్లో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలని సూచించారు.

**గిరిజన గురుకులాలతో నాణ్యమైన విద్య**

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన గిరిజన గురుకులాలు నేడు కళ్లముందు కనిపిస్తున్నాయని జగదీష్ రెడ్డి అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌కు చట్టబద్ధత కల్పించిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో గిరిజనులను మభ్యపెట్టి మోసం చేసిందని ఆయన విమర్శించారు. ఎస్టీల కోసం మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఏడాదికి రూ.500 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలతో పాటు గిరిజనులను కూడా తీవ్రంగా మోసం చేసిందని జగదీష్ రెడ్డి విమర్శించారు.

ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గిరిజనులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ చేసిన కృషికి రుణం తీర్చుకునే విధంగా ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని, ఈ నెల 17న అన్ని గిరిజన తండాల్లో సంబరాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని జగదీష్ రెడ్డి కోరారు.



## వాడవాడాల వినాయక చవితి వేడుకలు



**మోత్కూరు, సెప్టెంబర్ 15 ( వార్త వేదిక సూర్య ):** వినాయకచవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో వాడవాడాల విగ్నేశ్వరుని విగ్రహాలను ప్రతిష్టించారు. సోమవారం నుంచి తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో షోడాచూప చార పూజలు, అభిషేకాలు, హారతులు, భజన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు . ఆయా కార్యక్రమాలలో అన్నెపు రెడ్డి, నరేష్, గోపాల్ దాస్ సాయి,మత్స్యగిరి, అజయ్, కమిటీ సభ్యులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదర్శనలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**యాదగిరిగుట్ట, వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 15:** యాదగిరిగుట్టలో ప్రముఖ పుణ్యక్షేత్రం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం రోజున ఆధ్యాత్మిక సందడి నేలకొంది లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం భావించి స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయ పరిసరాల్లో నిర్వహించి సామేక గిరి ప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వారి సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత, యాదగిరిగుట్ట దేవస్థానం వేద పండితులచే పూజలు నిర్వహించి,పూజారులు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. యాదగిరిగుట్ట దేవస్థానం చైర్మన్ ఎం సత్యనారాయణ రెడ్డి, పట్టణ మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజనా భాస్కర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఉట్కూరి సురేష్ గౌడ్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## గరుడ వస్త్ర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వానం

**ఈ నెల 21న ప్రారంభోత్సవం.. ముఖ్య అతిథిగా హాజరు కావాలని విజ్ఞప్తి**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 15,వార్త వేదిక సూర్య :**గరుడ వస్త్ర షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గరుడ వస్త్ర షాపింగ్ మాల్స్ అధినేత జక్క రఘునందన్ రెడ్డి, కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ఆహ్వానించారు. ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు.



# మట్టి విగ్రహాలే పర్యావరణానికి రక్ష

**ఎస్సై కుమారస్వామి**

**నాంచారిపేటలో మట్టి గణేష్ మండపాన్ని సందర్శించిన ఎస్సై కుమారస్వామి యాదవ్**

**గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**



**మోటకొండూరు, సెప్టెంబర్ 15 (వార్త వేధిక సూర్య):-** పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తూ మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన మట్టి గణేష్ విగ్రహ మండపాన్ని స్థానిక ఎస్సై కుమారస్వామి యాదవ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామస్తులు మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల చెరువులు, కుంటలు కలుషితం అవుతాయని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన జల వనరులను అందించాలంటే మట్టి వినాయకుల ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండి, ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని కోరారు.అలాగే, గ్రామస్తులందరూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఉత్సవాలు మరియు నిమజ్జనం సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లి మల్లేష్ యాదవ్, ఉప సర్పంచ్ గంధమల్ల రేణుక లింగస్వామి, గ్రామస్తులు కంది వెంకటరామిరెడ్డి, దయాకర్ రెడ్డి,పెంట రెడ్డి, జగదీష్, హరిగోపాల్, పోలిస్ సిబ్బంది భరత్,ఉత్సవ సమితి సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి జయంతి వేడుకలు



**మోత్కూరు/ అడ్డగూడూరు సెప్టెంబర్ 15 (వార్త వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మాజీ మంత్రి దివంగత దామోదర్ రెడ్డి జయంతి వేడుకలను అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. . అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయడంతో పాటు తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలమైన పునాదిగా నిర్మించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గూడెపు భారతమ్మ , పాటు మండల కాంగ్రెస్ పార్టీ గూడెపు పాండు, కంబాల వీరభద్రయ్య,గూడెపు నాగరాజు,కప్పల రాజేష్,ఎండి షకిల్ పాషా,మల్లయ్య, రాములు,నర్సయ్య, యాదగిరి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఐ కె ఎమ్ ఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**ఆలేరులో బైక్ ర్యాలీ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ.**

**ఆలేరు :వార్తవేదిక /సూర్య సెప్టెంబర్ 15.**

రైతాంగాన్ని సమకరించి రైతుల సమస్యలపై దేశవ్యాప్త పోరాటాలను మరింత ఉధృతం చేయడానికి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కల్లెపు అడవయ్య బెజ్జాడి కుమార్ పిలుపునిచ్చారు. మహాసభలను జయప్రదం చేయాలని విజయవంతం చేయాలని కోరుతూ ఈరోజు ఈరోజు ఆలేరు పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి జాతీయ మహాసభలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లెపు అడవయ్య, బెజ్జాడి కుమార్ మాట్లాడుతూ, దేశంలో రైతాంగ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో రైతుల హక్కుల కోసం జరిగే పోరాటాలను మరింత బలోపేతం చేయాలని అవసరం ఉందన్నారు. వ్యవసాయ రంగంపై ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. పంటలకు గిట్టుబాటు ధరలు ధరలు లేకపోవడం పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు అప్పులు భారం వంటి సమస్యలు రైతాంగాన్ని సంక్షోభానికి అన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దేశవ్యాప్తంగా రైతాంగాన్ని ఐక్యం చేసి పోరాటాలను నిర్మించడమే లక్ష్యంగా ఏఐకేఎంఎస్ పనిచేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జరుగునున్న జాతీయ మహాసభలను భవిష్యత్ రైతాంగ పోరాటాలకు దిశ నిర్దేశం చేసే కీలక వేదికగా నిలుస్తున్నాయని అన్నారు. జాతీయ మహాసభల పిలుపును గ్రామానికి తీసుకెళ్లేందుకు ఆలేరు ప్రాంతంలో



విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. బైక్ ర్యాలీ ధర ప్రజలకు మహాసభ సందేశాన్ని చేరదీయడంతో పాటు ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తున్నట్లు. పేర్కొన్నారు యువకులు ప్రజాతంత్ర వాదులు పెద్ద సంఖ్యలో జాతీయ సభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏ ఐకెఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడాల సోమయ్య, ఉపాధ్యక్షులు చీర బోయిన రాజయ్య, ఇక్కిరి సహదేవ్, సహాయ కార్యదర్శి మామిడాల బాల మల్లేష్, తమ్ముడి అంజయ్య, పాకాల సరిత, రాఘవరెడ్డి, గోపాల్ రెడ్డి, మేకల వెంకటేష్, మార్కండేయ, పాకాల నరేష్, బాల్ రెడ్డి, ఇక్కిరి శ్రీనివాస్, గడ్డం మంకన్న, మురళి, కుమార్, అంజిరెడ్డి, భూష శ్రీశైలం, బాలయ్య, రామచంద్రయ్య, మశయ్య, ఆర్ ఉదయ్ పాల్గొన్నారు.

# బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి

**- ఏచూరి స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తాం**

**సీపీఎం నేత జహంగీర్**

**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 15, వార్త వేదిక సూర్య:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు వక్రీకరిస్తూ హిందూ--ముస్లిం ఘర్షణగా ప్రచారం చేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు యండి. జహంగీర్ విమర్శించారు. భూమి, భుక్తి, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన చారిత్రక పోరాటాన్ని మతపరమైన కోణంలోకి నెట్టడం ప్రజలను విభజించే కుట్రలో భాగమేనన్నారు.

మంగళవారం భువనగిరి పట్టణంలోని తిరందాసు గోపి గ్రంథాలయంలో సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యుడు కామ్రేడ్ సీతారాం ఏచూరి రెండో వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. అనంతరం “తెలంగాణ విలీనం -- వాస్తవాలు, వక్రీకరణలు” అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌కు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జహంగీర్ మాట్లాడుతూ ఏచూరి ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులు, లౌకికవాదం, సామాజిక న్యాయం పరిరక్షణ కోసం జీవితాంతం



పోరాడారని గుర్తుచేశారు.కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కవిడే సురేష్, బుర్రు అనిల్‌కుమార్, సీపీఎం భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, రోజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి, కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, మధ్యపురం బాల్ నర్సింహ, మోటె ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**మోత్కూరు, సెప్టెంబర్ 15 ( వార్త వేదిక సూర్య):**

గణేష్ విగ్రహాల నిమజ్జనం పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా మోత్కూరు మున్సిపల్ పరిధిలో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పట్టణంలోని పెద్ద చెరువుతో పాటు,

నిమజ్జన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ దీపాల ఏర్పాటు, బ్యారికేడ్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం, భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించడం వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు. నిమజ్జనం సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మోత్కూరు తహశీల్దార్ పి.జ్యోతి, పోలీస్ ఇన్స్పెక్టర్ సి. వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్, ఫైర్ స్టేషన్ అధికారి భీముడు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర - వక్రీకరణను తిప్పికొట్టాలి

**గుండు వెంకటనర్సు సిపిఎం మండల కార్యదర్శి.**

**మోత్కూరు, సెప్టెంబర్ 15 (వార్త వేదిక సూర్య);**

నిజాం నిరంకుశపాలన అణచివేత, దోపిడీ వెట్టిచాకిరీ విముక్తికై అగ్నిజ్వాలలా సాగిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించాలనే బీజేపీ విధానాలను తిప్పికొట్టాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. సాయుధపోరాట వారోత్సవాలలో భాగంగా మంగళవారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో అమరవీరుల స్తూపాలకు నివాలర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన భూస్వాముల దోపిడీ వెట్టిచాకిరీ అణచివేతలకు వ్యతిరేకంగా రైతులు వ్యవసాయకూలీలు పేదప్రజలు ఐక్యంగా కలసి పోరాడారని గుర్తుచేశారు. అలాంటి పోరాటంతో ఏలాంటి సంబంధం లేని వారు చరిత్రను వక్రీకరిస్తూ మతం రంగుపులిమితే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,రాచకొండ కనకయ్య,కురిమేటి సోమయ్య, బండి రవి, పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17న ‘చలో నాంపల్లి’ సభను విజయవంతం చేయాలి

**- సీపీఐ**

**మోటకొండూరు, సెప్టెంబరు 15(వార్త వేధిక సూర్య):-**సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మోటకొండూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆయన సాయుధ పోరాట అమరవీరుల స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాం నిరంకుశత్వం, దొరలు, భూస్వాముల అకృత్యాలకు వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో 1946 నుండి 1951 వరకు సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదన్నారు. ఈ సందర్భంగా స్మరించుకుని నివాళులర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి.సెప్టెంబర్ 17ను ప్రభుత్వం అధికారికంగా ‘విముక్తి దినంగా’ ప్రకటించి నిర్వహించాలనీ ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, సహాయ కార్యదర్శులు ముసుకు పెంటారెడ్డి, ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, పశువుల నరసింహ, మంచాల రాధమ్మ, బొడిగె సుదర్శన్, సుధాగాని వెంకన్న, మంచాల సుదర్శన్, ఎండి పాషా, కంచర్ల మల్లయ్య, దేవల్ల బాలరాజు, మంచాల మాధవి, మంచాల సువర్ణ, ఎండి యూసుఫ్, బండి అనసూయ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 118 || బుధవారం || సెప్టెంబర్, 16, 2026



# యాదాద్రి భువనగిరి

# యాదగిరిగుట్టలో గిరిప్రదక్షిణ చేసిన ప్రభుత్వ విప్

**- ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**





**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 15 వార్తా వేదిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జన్మ నక్షత్రంగా భావించే స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయ పరిసరాల్లో నిర్వహించిన సామూహిక గిరిప్రదక్షిణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన సతీమణి బీర్ల అనిత తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి కొండ చుట్టూ నిర్వహించిన సామూహిక గిరిప్రదక్షిణలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు యాదాద్రి క్షేత్రానికి తరలి రావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడా యి. గిరిప్రదక్షిణకు ముందు వైకుంఠ ద్వారం వద్ద ఉన్న పాదాలకు బీర్ల ఐలయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రార్థిస్తూ ఆలయ క్షేత్రం, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్ర ప్రజలందరికీ స్వామివారి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, స్థానికులు, వేలాది మంది భక్తులతో కలిసి కొండ చుట్టూ సామూహిక గిరిప్రదక్షిణ చేపట్టారు. గిరిప్రదక్షిణలో భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారి నామస్మరణ చేస్తూ ముందుకు సాగారు. ఆధ్యాత్మిక వాతావరణంలో గిరిప్రదక్షిణ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. గిరిప్రదక్షిణ అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనితతో కలిసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజ ల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయాల ప్రకారం ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు బీర్ల ఐలయ్య దంపతులకు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. స్వామివారి ఆశీస్సులతో ఆలేరు నియోజకవర్గ ప్రజలు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినం



**చౌటుప్పల్,వార్త వేదిక సూర్య సెప్టెంబర్ 15:** తెలంగాణ విమోచన దినం 17 సెప్టెంబర్ పురస్కరించుకొని మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో గల పద్మ వంశీ ఫంక్షన్ హాల్ లో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ..భారతదేశానికి స్వాతంత్రం 15 ఆగస్టు 1947లో వస్తే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో తెలంగాణకు 17 సెప్టెంబర్ 1948లో వచ్చింది. ఈ యొక్క పర్వదినాన్ని గత ప్రభుత్వం ఇప్పుడున్న ప్రభుత్వం అధికారికంగా చేపడుతామని చెప్పి ఇంతవరకు ఈ యొక్క కార్యక్రమాన్ని అధికారికంగా చేయడం లేదు కావున 17 సెప్టెంబర్ ని అధికారికంగా నిర్వ హించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ యొక్క కార్యక్రమాన్ని తెలంగాణ ప్రజలు తమ తమ వీధులలో త్రివర్ణ పథకాన్ని ఎగుం వేయవలసిందిగా రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎందరో త్యాగధనుల మహనీయుల సంకల్పంతోటి సిద్ధించిన ఈ యొక్క స్వాతంత్రం అధికారికంగా చేపట్టాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్ రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడలు బిక్షం గౌడ్ ఫ్లోర్ లీడర్ బుద్ద సురేష్ కౌన్సిలర్లు పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య సీనియర్ నాయకులు రమణ గోని శంకర్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చినుకుని మల్లేశం ముత్యాల భూపాల్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు భవనం మధుసూదన్ రెడ్డి రెక్కల సుధాకర్ రెడ్డి కట్ట కృష్ణ సర్పంచ్లు తంగళ్ళ వెంకటేశం నందగిరి వెంకటేశం గౌడ్ బత్తుల జంగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బీబీనగర్ పీఎస్‌పై ఎస్పీ ఫోకస్!

**- రికార్డుల పరిశీలన.. పెండింగ్ కేసులపై సీరియస్**

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు**




**భువనగిరి//బీబీనగర్, సెప్టెంబర్ 15 వార్త వేదిక సూర్య** బీబీనగర్ పోలీస్ స్టేషన్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ.. రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలు, స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లోని వివిధ రికార్డులను తనిఖీ చేసిన ఎస్పీ.. కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలని, బాధితులకు న్యాయం అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి విధులు, బాధ్యతలు, రోజువారీ కార్యాచరణపై వివరాలు తెలుసుకున్నారు. విధి నిర్వహణలో అప్రమత్తత, సమన్వయం, క్రమశిక్షణతో పాటు ప్రజల పట్ల మర్యాదపూర్వక వైఖరిని పాటించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా, క్రమబద్ధంగా ఉంచాలని.. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి, సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో బీబీనగర్ ఎస్‌హెచ్‌ఓ ప్రభాకర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిజిటల్ పంట నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- వ్యవసాయ విస్తరణ అధికారి డి. వెంకటేష్**

**- ఈ నెల 30 వరకు పంట వివరాల నమోదుకు అవకాశం**



**వార్త వేధిక సూర్య / మోటకొండూర్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ పంట నమోదు (సర్వే) కార్యక్రమాన్ని మండలంలోని చాడ రెవిన్యూ పరిధిలోని 6 గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి డి. వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వం నియమించిన ప్రత్యేక సిబ్బంది నేరుగా గ్రామాల్లోని రైతుల పొలాల వద్దకు వెళ్లి సాగు వివరాలను నమోదు చేస్తున్నారని తెలిపారు. చాడ, ముత్తిరెడ్డిగూడెం, కొండాపురం, నాంచారిపేట, కదిరేనిగూడెం, కాటేపల్లి గ్రామాల రైతులు సాగు చేసిన పంట, సర్వే నంబర్, సాగు విస్తీర్ణం తదితర పూర్తి వివరాలను సిబ్బంది డిజిటల్ విధానంలో నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఈ డిజిటల్ సర్వే ఆధారంగానే భవిష్యత్తులో ప్రభుత్వం రైతుల నుంచి పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని వారు స్పష్టం చేశారు. కాబట్టి సర్వే సిబ్బంది పొలాల వద్దకు వచ్చినప్పుడు రైతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండి, తమ వివరాలను కచ్చితంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ నెల 30వ తేదీ వరకు డిజిటల్ పంట నమోదుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంత్రి రాజు, డి సి ఎస్ సర్వేయర్ మల్లం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- సమన్వయంతో పనిచేయాలి..**

**అధికారులకు ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు ఆదేశం**



**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 15,వార్త వేదిక సూర్య :** సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డితో కలిసి వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించనున్న వేడుకలకు అధికారులు సమన్వయంతో పనిచేసి అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో కార్యక్రమానికి అనుగుణంగా వేదికను ఏర్పాటు చేయడంతో పాటు వీఐపీలు, అధికారులు, ఇతర అతిథులకు అనుకూలంగా సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్య అతిథితో పాటు ప్రోటోకాల్ ప్రకారం సంబంధిత ప్రజాప్రతినిధులకు కార్యక్రమ వివరాలతో కూడిన ఆహ్వానాలను అందజేయాలని సూచించారు. వేదికను పూలతో అందంగా అలంకరించాలని, విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. వేడుకలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి అంజిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజ్ గణపతి ఉత్సవాల్లో అన్నదానం



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 15,వార్త వేదిక సూర్య :** భువనగిరి గంజ్‌లో భజరంగ్ వ్యాయామశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాలను స్వీకరించారు. గణపతి నవరాత్రుల తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ సుమారు 1,000 మంది భక్తులకు అన్నప్రసాదం అందించడం భజరంగ్ వ్యాయామశాల ప్రత్యేకతగా నిలుస్తోంది. తొలి రోజు అన్నదాన కార్యక్రమాన్ని తుగిటి భాస్కర్, శివం జువెలర్స్ వారి సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ వ్యాయామశాల సభ్యులు గొరింకల శివశంకర్, సరగడ కరుణ్, సరగడ అమర్, ముత్యాల సాయికిరణ్ యాదవ్, ముత్యాల లక్ష్మీనారాయణ, కే. వెంకటేష్, ఎల్లారెడ్డి, దత్తు యాదవ్, సరగడ రాము, సరగడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మరణాల నివారణకు పటిష్ట చర్యలు

**- గర్భిణీలు, నవజాత శిశువుల ఆరోగ్యంపై**

**ప్రత్యేక దృష్టి సారించాలి**




**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 15,వార్త వేదిక సూర్య :** జిల్లాలో ఐదేళ్లలోపు చిన్నారుల మరణాలను తగ్గించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సూచించారు. ఈ మేరకు ఐడీఓసీ కలెక్టరేట్‌లో చిన్నారుల మరణాలపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదైన చిన్నారుల మరణాల కేసులను అధికారులు సమగ్రంగా పరిశీలించి, వాటికి దారితీసిన కారణాలను విశ్లేషించారు. గర్భిణీలకు సకాలంలో వైద్య సేవలు అందించడం, ప్రమాదకర గర్భధారణలను ముందుగానే గుర్తించడం, ప్రసవానంతరం తల్లి--శిశువుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నవజాత శిశువులకు అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అనారోగ్య లక్షణాలను తొలిదశలోనే గుర్తించాలని, అవసరమైన సందర్భాల్లో మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రులకు సకాలంలో రిఫర్ చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ాచీవీలు, ఆశా కార్యకర్తలు, జనూలు, మీానూలు, నజులు సమన్వయంతో పనిచేసి శిశు మరణాల నివారణకు కృషి చేయాలని అధికారులు ఆదేశించారు. సమావేశంలో ణఎ.ణవీడనూ డా. కె. రామకృష్ణ,ూూ–జనడ× డా. కె. రామకృష్ణ, ణఎ.ణవీడనూ డా. కవిత, నూణ (పెడియాట్రిక్స్) డా. హబీబ్ అలీ, నూణ గైనకాలజీ డా. శీలాపాణి, నూణ అనస్థీషియా డా. కరుణ్ రెడ్డి, ాణజఖ నోడల్ అధికారి, వివిధ ాఎజల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో పత్రాల సమర్పణ

**- నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి**

**బీఎల్ఓలకు ఆధారాల అందజేత**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 15,వార్త వేదిక సూర్య :** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగాభువనగిరి పురపాలక 8 వార్డ్ బూత్ నంబర్లు 66, 92 పరిధిలో నోటీసులు అందుకున్న ఓటర్లు మంగళవారం బీఎల్ఓలను సంప్రదించి అవసరమైన పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా బీఎల్ఓల వద్ద పత్రాల పరిశీలనతో పాటు ఫొటోలు కూడా తీసుకున్నారు. వార్డు కౌన్సిలర్ తాహెరా బబ్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన సరైన ఆధార పత్రాలను సమర్పించి ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. బీఎల్ఓలు కాంతమ్మ, సరోజ పత్రాలను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తాహెరా బాబులు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందకుండా బీఎల్ఓలను సంప్రదించి అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు ఉండేలా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు. అంగన్వాడి సూపర్వైజర్స్. తదితరులు పాల్గొన్నారు

## శ్రీ మచ్చగిరి గొర్రెల పెంపకందారుల సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా కర్ణకంటి కృష్ణ



**వలిగొండ: సెప్టెంబర్ 15 ( వార్త వేదిక సూర్య )** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం లో యాదవ సంఘం సభ్యులు సమావేశం నిర్వహించి నూతన పాలకవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు గా కర్ణకంటి కృష్ణ, ఉపాధ్యక్షుడుగా జక్కల రాములు, కార్యదర్శిగా కంబాలపల్లి శ్రీశైలం, కోశాధికారిగా జక్కల నవీన్, సహాయ కార్యదర్శిగా కొత్త నరసింహ, డైరెక్టర్లుగా జక్కల సురేష్, దుర్గం నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన పాలకవర్గంను యాదవ సంఘం సభ్యులు అభినందించి సన్మానం చేశారు.

## గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ పరిశీలన

**భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు**



**బీబీనగర్, సెప్టెంబర్ 15, వార్త వేదిక సూర్య** :భువనగిరి//బీబీనగర్ చెరువు వద్ద గణేశ్ నిమజ్జనానికి జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ మంగళవారం పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమాలు సాఫీగా, శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలు అవసరమైన ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ సూచించారు. చెరువు వద్ద భద్రతా ఏర్పాట్లు, ఇతర మౌలిక సదుపాయాలను సమర్థంగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బీబీనగర్ ఇన్‌స్పెక్టర్ ఎం. ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ పి. శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంపీడీఓ వై. శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పి. శ్యామ్ గౌడ్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా ప్రజలు పోలీసు, సంబంధిత అధికారుల సూచనలు పాటించి, భద్రతా ఏర్పాట్లకు సహకరించాలని అధికారులు కోరారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**